www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 04 సంచిక : 56 పేజిలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com గురువారం 11 - 06 - 2026

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



పీవోకేలో కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్.. ప్రయాణిస్తున్న వారంతా మృతి

## అమరావతిలో రూ.1235 కోట్లతో
# కేంద్రం భారీ ప్రాజెక్ట్

- ఏపీ రాజధానిలో కీలక పరిణామం..
- అమరావతిలో భారీ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాసాల కోసం రూ.1235 కోట్లు కేటాయింపు
- మొత్తం 11 టవర్లలో 1504 నివాస గృహాలు నిర్మించనున్న సీపీడబ్ల్యూడీ
- పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మాణం
- నిర్మాణ, నిర్వహణ దశల్లో స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనుల దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ), అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భారీ నివాస సముదాయాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.1,234.91 కోట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే బడ్జెటరీ మద్దతు ద్వారా భరించనుంది.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) చేపట్టనుంది. ఇప్పటికే - మిగతా 2 లో

## ఏపీలో తక్కువ జనాభా అయినా
# నిధుల్లో టాప్ 3లో ఏపీ

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- తక్కువ జనాభా ఉన్నప్పటికీ కేంద్ర నిధుల వాటాలో ఏపీ దేశంలోనే మూడో స్థానంలో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి రూ.7,700 కోట్లు అందాయన్న కేంద్ర మంత్రి
- అమరావతిలో కేంద్ర ప్రభుత్వ భవనాల నిర్మాణం మూడేళ్లలో పూర్తవుతుందని వెల్లడి



**అమరావతి :** తక్కువ జనాభా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో - మిగతా 2 లో

# 24 గంటల్లోనే చెప్పిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

- విశాఖ స్టీల్‌ప్లాంట్ మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున చెక్కులు అందించిన మంత్రి
- ఒక్కో కుటుంబానికి రూ. 1.72 కోట్ల వరకు ప్రయోజనాలు, ఉద్యోగం ఇస్తామన్న పవన్
- ప్రమాద కారణాలపై కేంద్ర ఉక్కుశాఖ త్రిసభ్య కమిటీ విచారణ ప్రారంభం
- రూ. 120 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా



**అమరావతి :** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపుతూనే ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 9కి చేరింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పైడిరాజు అనే మరో ఉద్యోగి ఇవాళ ఉదయం ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో ప్లాంట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలు వేగంగా అమలవుతున్నాయి. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బాధిత కుటుంబాలను పరామర్శించి, ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలు - మిగతా 2 లో

# మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు



- మీనాక్షి రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ
- తెలంగాణ కేసు వెల్లడించలేదంటూ వివాదం
- కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం
- చర్చలోకి ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 33ఏ

**ఢిల్లీ :** కాంగ్రెస్ సీనియర్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. మధ్యప్రదేశ్ నుంచి దాఖలు చేసిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడంతో కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించింది.తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఓ కేసు వివరాలను అఫిడవిట్‌లో - మిగతా 2 లో

## భారీ మూల్యం తప్పదన్న డొనాల్డ్



- ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- 'మిడిల్ ఈస్ట్ రౌడీ చనిపోయాడు' అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్ట్
- అమెరికా హెలికాప్టర్ కూల్చివేతతో పెరిగిన ఉద్రిక్తతలు


## ప్రధానిగా నెహ్రూ రికార్డును బ్రేక్ చేసిన నరేంద్రమోదీ

- తెలంగాణ బీజేపీ చీఫ్ స్పందన
- సుదీర్ఘకాలం ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించిన మోదీ
- నిరంతరాయంగా 4,399 రోజులు ప్రధానిగా సేవలు
- ఇది చారిత్రక మైలురాయి అంటూ రామచంద్రరావు ప్రశంస
- మోదీ పాలనలో దేశం స్వర్ణయుగాన్ని చూస్తోందన్న రామచంద్రరావు
- ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేంద్ర కేబినెట్ తీర్మానం



**ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. నెహ్రూ 4,398 రోజుల పాటు ఈ పదవిలో ఉండగా, మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకుని నూతన చరిత్రను లిఖించారు.ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన బీజేపీ నాయకులు రామచంద్రరావు ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, అచంచలమైన నమ్మకానికి మోదీ నిదర్శనమని, ఆయన పదవీకాలం దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు.నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో రెండోసారి, 2024 జూన్ 9న సంకీర్ణ ప్రభుత్వ సారథిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. మోదీ నాయకత్వంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం అణచివేత, సరిహద్దుల బలోపేతం వంటి కీలక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని రామచంద్రరావు వివరించారు.మరోవైపు, ప్రధాని మోదీ - మిగతా 2 లో

## 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి



- కేంద్ర మంత్రి బండి సంజయ్
- ప్రధానిగా నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టారన్న బండి సంజయ్
- అత్యధిక కాలం ప్రధానిగా మోదీ పేరు లిఖించబడిందని హర్షం
- మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిదని వ్యాఖ్య

**హైదరాబాద్ :** భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన - మిగతా 2 లో

## ఐటీ ఏరియాలో ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్

EAGLE FORCE

ELITE ACTION GROUP FOR DRUG LAW ENFORCEMENT

- పారిపోయిన డ్రగ్‌డాన్ నీతూబాయ్
- నీతూబాయ్ కోసం నానక్‌రామ్‌గూడాలో మకాం వేసిన ఈగల్ ఫోర్స్
- గతంలోనే ఆమెను అరెస్టు చేసి పీడీ యాక్ట్ పెట్టిన పోలీసులు
- జైలు నుంచి వచ్చి మళ్లీ అమ్మకాలు కొనసాగిస్తున్న నీతు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ కేసులు కలవర పెడుతున్నాయి. ఈ సమస్యను రూపుమాపేందుకు ఈగల్ ఫోర్స్ శ్రమిస్తోంది. దీనిలో భాగంగానే హైదరాబాద్ ఐటీ ఏరియాలో - మిగతా 2 లో

## 'భారత్ ఫ్యూచర్ సిటీ'
# కల సాకారమయింది

- ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న రేవంత్
- ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అన్న రేవంత్
- ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఫ్యూచర్ సిటీ నిలవబోతోందని వ్యాఖ్య
- ప్రపంచంలోని గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం
- హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే 'భారత్ ఫ్యూచర్ సిటీ' కల సాకారమయ్యేందుకు తొలి అడుగు



**హైదరాబాద్ :** తెలంగాణ చరిత్రలో ఒక సరికొత్త మైలురాయి లిఖించబడబోతోంది. హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే 'భారత్ ఫ్యూచర్ సిటీ' కల సాకారమయ్యేందుకు తొలి అడుగు పడింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ భవన ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు.ఈ చారిత్రాత్మక సందర్భంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు. ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఈ భారత్ ఫ్యూచర్ సిటీ నిలవబోతోంది" అని అత్యంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.ఈ అథారిటీ భవనాన్ని కేవలం 6 నెలల రికార్డు సమయంలోనే నిర్మించి పూర్తి చేయడం విశేషం. దాదాపు రూ.20 కోట్ల వ్యయంతో, 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక భవనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ఈ ఫ్యూచర్ సిటీ ఒక నిలువెత్తు ప్రతీకగా మారబోతోందని సీఎం వెల్లడించారు.ఈ ప్రాజెక్ట్‌లోని మరో విశేషం ఏంటంటే.. ఈ భవనం ప్రారంభం కాకముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి 'నెట్ జీరో' భవనంగా గుర్తింపు పొందింది. అంటే పర్యావరణానికి - మిగతా 2 లో

అక్షర టైమ్స్

# సంపాదకీయం

## మయన్మార్‌తో చెలిమి

అనుచిత కారణాలవల్ల తరచు వార్తల్లో ఉండే మయన్మార్ నుంచి ఆ దేశాధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లాయింగ్ అయిదు రోజుల పర్యటన కోసం శనివారం మన దేశం వచ్చారు. ఆయనతోపాటు వచ్చిన బృందంలో కేబినెట్ మంత్రులు, వ్యాపారవేత్తలు ఉన్నారు. కొన్ని దశాబ్దాలక్రితం ఇలాంటి పర్యటన ఊహించలేం. ఎందుకంటే ఆ దేశం నిరంతరం సైన్యం పడగనీడలో మనుగడ సాగిస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను సైన్యం బతకనీయదు. 2020లో తిరుగులేని మెజారిటీతో వరసగా రెండోసారి ఎన్నికైన ప్రజా స్వామ్య ఉద్యమ నేత ఆంగ్ సాన్ సూకీ నాయకత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమాక్రసీ (ఎన్ఎల్‌డీ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, ఏడాదిలోపే సైనిక దళాలు హస్తగతం చేసుకున్నాయి. మన పొరుగును మనం ఎంచుకోలేం. అక్కడ ఎలాంటి ప్రభుత్వాలుండాలో ఆశించటం కూడా అసాధ్యం. మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో మన ప్రయోజనాలు తప్ప వేరే దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని, అందుకోసం అక్కడి పాలకులపై 'నైతిక ఒత్తిడి' తీసుకురావాలనుకోవటం వృథా ప్రయాసగా, అనవసర చాదస్తంగా భావించే ధోరణి అలుముకుంది. మార్క్సిజాన్ని అనుసరిస్తున్నానని చెప్పుకొనే చైనా దశాబ్దాల క్రితమే ఈ సూత్రాన్ని నమ్మి మయన్మార్‌ను అక్కున చేర్చుకుని అన్నివిధాలా లాభపడింది.వాస్తవానికి మయన్మార్‌తో మన దేశానికి సన్నిహిత సంబంధాలుండేవి. 1951లో ఆ దేశంతో స్నేహ ఒప్పందం కుదిరింది. 1955లో మనతోపాటు అలీనోద్యమ అంకు రార్పణకు తోడ్పడిన దేశాల్లో మయన్మార్ ఒకటి. కానీ 1958లో సైనిక పాలకుల ఆగమనం తర్వాత ఆ సంబంధాలు దెబ్బతిన్నాయి. మనమే కాదు... దాదాపు ప్రపంచ దేశాలన్నీ దానితో 'దౌత్యపరమైన అంటరానితనాన్ని' పాటించటం మొదలెట్టాయి. 1988లో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని సైనిక పాలకులు అణిచేయటాన్ని నిరసిస్తూ సూకీకి భారత్ మద్దతు ప్రకటించింది. 1992లో జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ అవగాహన అవార్డుకు ఆమెను ఎంపిక చేసింది. కానీ వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2002లో మళ్లీ దాంతో సంబంధ బాంధవ్యాలు పునరుద్ధరించి మాండలేలోని భారత కాన్సులేట్‌ను పునఃప్రారంభించింది. తిరిగి మళ్లీ 2014లో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని ఎన్డీయే అధికారంలోకొచ్చేవరకూ ఇరు దేశాల సంబంధాలూ అంతంత మాత్రమే. 2017లో మోదీ మయన్మార్‌ను సందర్శించారు.మన దేశానికి మయన్మార్‌తో 1,643 కిలోమీటర్ల పొడవునా అంతర్జాతీయ సరిహద్దు ఉంది. ఇందులో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ (520 కి.మీ.), నాగాలాండ్ (215 కి.మీ.), మిజోరం (510 కి.మీ.), మణిపూర్ (398 కి.మీ.)ఉన్నాయి. 2021లో తిరిగి సైనిక పాలకులు అధికారం చేజిక్కించుకున్నాక మన దేశం గతంలో మాదిరి మయ న్మార్‌ను ఏకాకిని చేయాలనుకోలేదు. నిరంతరం సంబంధ బాంధవ్యాల్లో ఉంటే అక్కడ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అది దోహదపడుతుందనీ, దాంతోపాటు సరిహద్దు భద్రత విషయంలో మన ప్రయోజనాలు నెరవేరుతాయనీ భావించింది. దానికితోడు మయ న్మార్‌ను దూరం చేసుకుంటే అది చైనాకు దగ్గరకావటం మినహా సాధించేదేమీ ఉండదని కూడా అనుకుంది. అందుకే కావొచ్చు... సైనిక చీఫ్ పదవి వదులుకుని, దేశాధ్యక్షుడైన రెండు నెలల్లోనే తన తొలి విదేశీ పర్యటనకు మిన్ మన దేశాన్ని ఎంచుకున్నారు. నిరుడు డిసెంబర్, ఈ ఏడాది జనవరి మధ్య జరిపిన ఎన్నికల్లో మిన్ భారీ ఓట్లతో విజయం సాధించారు. దాదాపు అన్ని విపక్షాలనూ ఎన్నికల్లో పాల్గొననీయకపోవటంవల్ల ఇది సాధ్యమైంది. ఆ సంగతలావుంచి మయన్మార్‌తో కుదిరిన ఒప్పందాలు మన దేశానికి వ్యూహాత్మకంగా, భద్రతాపరంగా మేలుచేసేవే. అంతర్జాతీయ కరెన్సీ బదులు మన రూపాయి, మయన్మార్ క్యాట్‌లలో లావాదేవీలు జరుపుకోవాలనీ... ఇంధనం, మైనింగ్, ఆగ్రో ప్రోసెసింగ్ రంగాల్లో సహకరించుకోవాలనీ నిర్ణయించుకున్నాయి. అలాగే నౌకా శ్రయ నిర్మాణంలో మయన్మార్‌కు తోడ్పడేందుకు అవగాహన కుదిరింది. ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి రేపే సంస్థలకు ఆశ్రయం లభించకుండా చర్యలు తీసుకుంటామని మయన్మార్ హామీ ఇచ్చింది. వర్తమానంలో ఇరుగు పొరుగుమధ్య సర్దుబాట్లు తప్ప 'అనవసర' చాదస్తాలు ఉండబోవని ఈ పర్యటన నిరూపించింది.

## మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు

**మొదటిపేజీ తరువాయి -** వెల్లడించలేదనే కారణంతో నామినేషన్‌ను తిరస్కరించారు. దీనిపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే కాంగ్రెస్ వాదన మరోలా ఉంది. హైదరాబాద్‌లోని కోర్టు జారీ చేసిన నోటీసు కేవలం ప్రాథమిక విచారణలో భాగమే తప్ప, ఆమెపై అధికారిక క్రిమినల్ కేసు నమోదు కాలేదని చెబుతోంది. ఇంకా కోర్టు నేరాన్ని పరిగణనలోకి తీసుకోలేదని, ఎలాంటి అభియోగాలు కూడా నమోదు కాలేదని పేర్కొంటోంది.ఈ వివాదానికి కేంద్రంగా నిలిచింది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 33ఏ. దీని ప్రకారం రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష పడే నేరానికి సంబంధించి కోర్టు అభియోగాలు నమోదు చేసిన కేసులు ఉంటే వాటిని అభ్యర్థులు నామినేషన్ పత్రాల్లో వెల్లడించాలి. అలాగే ఏడాది లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష పడిన తీర్పులు ఉంటే కూడా తెలియజేయాలి.న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం కేవలం ప్రాథమిక విచారణ దశలో ఉన్న వ్యవహారాలను వెల్లడించాల్సిన అవసరం ఉండకపోవచ్చు. ఎందుకంటే అలాంటి సందర్భాల్లో కేసు పూర్తిస్థాయిలో ప్రారంభమైనట్లు పరిగణించరు. మీనాక్షి నటరాజన్ విషయంలో హైదరాబాద్ కోర్టు జారీ చేసిన నోటీసు వెల్లడించాల్సిన కేసు పరిధిలోకి వస్తుందా? లేక అది కేవలం ప్రాథమిక విచారణ మాత్రమేనా? అన్న అంశంపైనే ఇప్పుడు మొత్తం వివాదం కొనసాగుతోంది. ఈ అంశంపై ఎన్నికల సంఘం తుది నిర్ణయం కీలకంగా మారింది.

## ప్రధానిగా నెహ్రూ రికార్డును బ్రేక్ చేసిన నరేంద్రమోదీ

**మొదటిపేజీ తరువాయి -** ఘనతను అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


## 'భారత్ ఫ్యూచర్ సిటీ' కల సాకారమయింది

**మొదటిపేజీ తరువాయి -** ఎలాంటి హాని చేయకుండా, సహజ వనరుల వినియోగంతో ఈ కార్యాలయాన్ని రూపొందించారు. ప్రపంచంలోని అత్యంత గొప్ప నగరాల్లో ఒకటిగా ఈ ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని సీఎం స్పష్టం చేశారు.

## 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి

**మొదటిపేజీ తరువాయి -** తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన అరుదైన రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని హర్షం వ్యక్తం చేశారు."రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. ఆయన తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇదే సమయంలో, దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా కేంద్ర ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ జోక్యం ఏమీ లేదని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఐటీ ఏరియాలో ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్




**మొదటిపేజీ తరువాయి -** డ్రగ్‌డాన్ నీతుబాయ్ కోసం ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఈగల్ ఫోర్స్ వస్తుందన్న సమాచారంతో డ్రగ్‌డాన్ నీతూబాయ్ పారిపోయింది.

**ఈగల్ ఫోర్స్ అదుపులో ఐటీ ఉద్యోగులు :** హైదరాబాద్ నగరంలో నీతూబాయ్ పెద్ద ఎత్తున గంజాయి విక్రయిస్తోంది. గంజాయి కొనుగోలు కోసం ఐటీ ఉద్యోగులు ఆమె ఇంటి దగ్గర క్యూ కట్టారు. గంటల వ్యవధిలో 50 మంది ఐటీ ఉద్యోగుల్ని ఈగల్ ఫోర్స్ పట్టుకుంది. ఆమె దూల్‌పేట నుంచి వచ్చి ఐటీ కోర్ ఏరియాలో గంజాయి కేంద్రాన్ని నిర్వహిస్తోంది. కిరాణం షాపు మాటున గంజాయి విక్రయిస్తోందని సమాచారం. పోలీసులు గతంలోనే ఆమెను అరెస్టు చేసి పీడీ యాక్ట్ పెట్టారు. అయినా జైలు నుంచి వచ్చి మళ్లీ గంజాయి అమ్మకాలు కొనసాగిస్తోంది.

# అమరావతిలో రూ.1235 కోట్లతో కేంద్రం భారీ ప్రాజెక్ట్

**మొదటిపేజీ తరువాయి -** ప్రీ-బిడ్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, టెండర్ పత్రాల రూపకల్పన ప్రక్రియ పురోగతిలో ఉందని కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాజధాని అమరావతిలో కేంద్రం చేపడుతున్న మొట్టమొదటి జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (జీపీఆర్ఏ) ప్రాజెక్ట్ ఇదే కావడం గమనార్హం.మొత్తం 17 ఎకరాల విస్తీర్ణంలో ఈ జీపీఆర్ఏ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా 11 నివాస టవర్లను ఏర్పాటు చేసి, టైప్-2 నుంచి టైప్-ఎ× వరకు వివిధ కేటగిరీలలో మొత్తం 1,504 ఫ్లాట్లను నిర్మిస్తారు. ప్రాజెక్టులో భాగంగా 1,972 కార్లు పార్క్ చేసుకునేలా బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తారు. ఈ ప్రాజెక్టు మొత్తం నిర్మాణ విస్తీర్ణం 31.30 లక్షల చదరపు అడుగులుగా ఉంది.

**ప్రాజెక్ట్ లక్ష్యాలు.. ప్రయోజనాలు**

అమరావతిలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి తగిన నివాస సౌకర్యం కల్పించడమే ఈ



ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. కార్యాలయాలకు సమీపంలోనే నివాసం ఉండటం వల్ల ఉద్యోగుల నైతిక స్థైర్యం, పనితీరు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రభుత్వ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడుతుందని ప్రకటనలో వివరించారు.

**పర్యావరణ హిత నిర్మాణం.. సకల సౌకర్యాలు**

ఈ ప్రాజెక్టును పూర్తిగా పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్నారు. కనీసం 4-స్టార్ గ్రీహా (జీఆర్ఐహెచ్ఏ) రేటింగ్ సాధించేలా, ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, స్థానిక నిర్మాణ సామగ్రి వాడకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. క్యాంపస్‌లో బ్యాంకు, ఏటీఎం, పోస్టాఫీసు, కమ్యూనిటీ హాల్, ఫుడ్ కోర్ట్, షాపింగ్ కాంప్లెక్స్, గెస్ట్ హౌస్ వంటి అన్ని రకాల పౌర, సామాజిక సదుపాయాలు ఉంటాయి. అలాగే, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా అవరోధ రహిత వాతావరణాన్ని కల్పించనున్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. నిర్మాణ దశలో ఏటా సుమారు 7 లక్షల పనిదినాలు, ప్రాజెక్టు పూర్తయ్యాక నిర్వహణ దశలో ఏటా 50,000 పనిదినాల ఉపాధి కలుగుతుందని కేంద్రం తెలిపింది.

# భారీ మూల్యం తప్పదన్న డొనాల్డ్

**మొదటిపేజీ తరువాయి -** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్టకు చేరాయి. చర్చల ప్రక్రియలో ఇరాన్ జాప్యం వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. "మిడిల్ ఈస్ట్ రౌడీ చనిపోయాడు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనం సృష్టిస్తున్నాయి. ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలపై మరిన్ని దాడులు చేసే అవకాశం ఉందని సంకేతాలను ఆయన ఇచ్చారు.బుధవారం 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందించిన ట్రంప్, "ఇరాన్ సైన్యం ప్రస్తుతం తీవ్ర అస్తవ్యస్త స్థితిలో ఉంది. వారి నౌకాదళం, వాయుసేనలు దాదాపుగా ఉనికి కోల్పోయాయి. చర్చలకు రావడంలో వారు ఇప్పటికే చాలా ఆలస్యం చేశారు, ఇప్పుడు దానికి తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదు" అని పేర్కొన్నారు.అమెరికాకు చెందిన ఏహెచ్-64 అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసిన ఘటన తర్వాత ఈ ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి ప్రతిచర్యగా, మంగళవారం హోర్ముజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థలు, రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దళాలు దాడులు నిర్వహించాయి. ఇది కేవలం ఆత్మరక్షణ కోసం చేపట్టిన చర్యేనని యూఎస్ సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బందిని సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించింది.అయితే, తమ డ్రోన్‌ను అమెరికా హెలికాప్టర్ ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ వాదిస్తోంది. ఇందుకు ప్రతీకారంగా బహ్రెయిన్, జోర్డాన్, కువైట్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్ అణు, సైనిక కేంద్రాలపై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసినప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతోంది. తాజా



పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగగా, స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి.

## ఏపీలో తక్కువ జనాభా అయినా నిధుల్లో టాప్ 3లో ఏపీ



**మొదటిపేజీ తరువాయి -** మాట్లాడిన ఆయన, రాష్ట్రానికి లభిస్తున్న ప్రత్యేక ప్రయోజనాల వల్లే ఈ స్థాయిలో నిధులు మంజురవుతున్నాయని వివరించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకు రూ.7,700 కోట్లు అందాయని పెమ్మసాని వెల్లడించారు. అలాగే, రాష్ట్ర రాజధాని అమరావతిలో కీలక భవనాల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ రాబోయే మూడేళ్లలో పూర్తి చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా, నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించనుందని ఆయన పేర్కొన్నారు.అమరావతి క్యాపిటల్ నిర్మాణం, సెంట్రల్ సెక్రటేరియట్, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ అభివృద్ధిని వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 24 గంటల్లోనే చెప్పిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్



**మొదటిపేజీ తరువాయి -** గడవకముందే మంత్రి లోకేశ్ చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం కింద రూ. 25 లక్షల చొప్పున చెక్కులను స్వయంగా అందించారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు, క్షతగాత్రులకు రూ. 10 లక్షలు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. దీనికి అదనంగా రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి అన్ని ప్రయోజనాలు కలిపి రూ. 1.72 కోట్లు, ఒప్పంద ఉద్యోగి కుటుంబానికి రూ. 45 లక్షలు అందుతాయని వివరించారు. మృతుడు శాశ్వత ఉద్యోగి అయినా, ఒప్పంద ఉద్యోగి అయినా వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని, వారి పిల్లల చదువుల బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ఉక్కుశాఖ ఇప్పటికే త్రిసభ్య కమిటీని నియమించింది. బొకారో సెయిల్ డైరెక్టర్ ప్రియరంజన్ నేతృత్వంలోని ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశీలించింది. మరో రెండు రోజుల పాటు విశాఖలోనే ఉండి ప్రమాదానికి గల కారణాలను శోధించనుంది. ఈ దుర్ఘటన కారణంగా స్టీల్‌ప్లాంట్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. రెండు రోజుల పాటు ఉత్పత్తి నిలిచిపోవడంతో సుమారు రూ. 100 కోట్లు, యంత్ర పరికరాలు దెబ్బతినడం వల్ల మరో రూ. 20 కోట్లు, మొత్తంగా రూ. 120 కోట్లకు పైగా నష్టం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎస్ఎంఎస్-1లోని ఒక మిషన్ ఆగిపోగా, మిగిలిన ఐదు మిషన్లతో ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# ఉత్తర, దక్షిణ విభజన, తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకతపై పవన్ కల్యాణ్ స్పందన

**ఉత్తర-దక్షిణ విభజన వాదం దేశానికి ప్రమాదకరమని పవన్ హెచ్చరిక**

**తొలిసారిగా ఏఎన్ఐకి ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు**

**రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టవద్దు**

**ఏపీకి రూ.7,707 కోట్లు కేటాయించిన కేంద్రానికి ధన్యవాదాలు**

**తాను తెలంగాణను ఎప్పుడూ వ్యతిరేకించలేదన్న పవన్ కల్యాణ్**

**విభజన జరిగిన తీరును మాత్రమే వ్యతిరేకించినట్లు వెల్లడి**

ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులు దేశ సమగ్రతకు అత్యంత ప్రమాదకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి విభజనవాద ధోరణులు దేశ శ్రేయస్సుకు ఏమాత్రం శ్రేయస్కరం కావని ఆయన స్పష్టం చేశారు. తాను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కేవలం విభజన జరిగిన అశాస్త్రీయ విధానాన్ని మాత్రమే తప్పుబట్టానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.తొలిసారిగా ఆయన ఢిల్లీలో ఏఎన్ఐ వార్తాసంస్థ ఎడిటర్ స్మితా ప్రకాశ్‌తో నిర్వహించిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు, పరిపాలన, వ్యక్తిగత అంశాలతో పాటు పలు జాతీయ అంశాలపై



ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు.సుమారు 84 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న నాయకులు ఒక ప్రాంతాన్ని మరో ప్రాంతంతో పోల్చి ప్రజల మధ్య వైషమ్యాలు పెంచడం సరికాదన్నారు. గతంలో కొందరు నేతలు తనను హైదరాబాద్ రావొద్దని అన్నారని గుర్తుచేస్తూ, అదే తర్కాన్ని పాటిస్తే రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకులను కూడా కొన్ని ప్రాంతాలకు వెళ్లవద్దని చెప్పాల్సి ఉంటుందని, ఇటువంటి సంకుచిత రాజకీయాలు దేశానికి తగవని హితవు పలికారు. 570కి పైగా సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని పటిష్ఠం చేసిన చరిత్రను స్మరిస్తూ, విభజనవాదం దేశ ఐక్యతకు గొడ్డలిపెట్టు అని ఆయన అభిప్రాయపడ్డారు.'వీబీ జీ రామ్ జీ' పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,707.21 కోట్లు కేటాయించినందుకు పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు అందిన నిధుల్లో ఇది మూడో అత్యధిక కేటాయింపు అని ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని పవన్ కల్యాణ్ తెలిపారు. తెలంగాణలో కూడా తమ పార్టీ పోటీ చేయాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారని వెల్లడించారు. ఈ దేశంలో పౌరులు ఎవరైనా, ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఇంటర్వ్యూలో భాగంగా తెలంగాణపై తన భవిష్యత్ ప్రణాళికలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఉచిత పథకాల ప్రభావం, భాషా రాజకీయాలు, ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పన వంటి అనేక అంశాలపై పవన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్డీయే సమావేశాల నిమిత్తం ఢిల్లీలో ఉన్న తరుణంలో ఆయన ఈ పాడ్‌కాస్ట్‌లో పాల్గొనడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జూపల్లి

**మినీ స్టేడియం కోసం సొంత భూమి విరాళం!**

**గతంలో వీపనగండ్ల వెళ్లినప్పుడు మినీ స్టేడియం కావాలని జూపల్లిని అడిగిన స్థానిక యువత**

**తన సొంత భూమి ఇస్తానని నాడు మాట ఇచ్చిన జూపల్లి**

**రూ. 1.50 కోట్లకు పైగా విలువున్న భూమిని విరాళంగా ఇచ్చిన మంత్రి**

రాజకీయాల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నేతలు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి వారిలో తాను ఒకడినని నిరూపించుకున్నారు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. యువత, క్రీడాకారుల భవిష్యత్తు కోసం ఆయన ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. మినీ స్టేడియం నిర్మాణం కోసం తన సొంత భూమిని కేటాయిస్తూ బుధవారం అధికారికంగా డిజిటల్ సంతకాలు చేశారు.గతంలో వీపనగండ్ల మండల పర్యటనకు వెళ్లిన సమయంలో.. అక్కడ స్థానిక యువత, క్రీడాకారులు తమకు ఒక మినీ స్టేడియం కావాలని మంత్రి జూపల్లిని అభ్యర్థించారు. వారి కోరికపై సానుకూలంగా స్పందించిన మంత్రి, స్టేడియం నిర్మాణం కోసం తన సొంత భూమిని ఇస్తానని నాడు మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తూ.. వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వే నెం. 532/ఆ లో తన పేరిట ఉన్న 4 ఎకరాల భూమిని క్రీడాకారుల అభివృద్ధి కోసం అందజేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ భూ బదిలీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తయింది. వీపనగండ్ల మండల తహశీల్దార్ లాగిన్ ద్వారా నిర్వహించిన ఈ ఆన్‌లైన్ ప్రక్రియలో మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా డిజిటల్ సంతకం చేసి భూమిని ప్రభుత్వానికి బదిలీ చేశారు. మంత్రి కేటాయించిన ఈ నాలుగు ఎకరాల భూమి



ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.1.50 కోట్లకు పైగానే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ చారిత్రాత్మక భూ బదిలీ ప్రక్రియకు సాక్షులుగా కాంగ్రెస్ నాయకుడు మునిగొండ గోపి, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ డిజిటల్ సంతకాలు చేశారు.మంత్రి తీసుకున్న ఈ ఉదార నిర్ణయంపై వీపనగండ్ల మండల ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మినీ స్టేడియం అందుబాటులోకి వస్తే.. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ గల యువకులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఒక గొప్ప వేదిక లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# దొనకొండ ప్రాంతాన్ని 25 వేల ఎకరాలతో పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది

**కలెక్టర్ పి రాజాబాబు**





**దొనకొండ,జూన్10.అక్షర టైమ్స్:-(బ్యూరో, షేక్. కరిముల్లా) :** దొనకొండలో పారిశ్రామిక అవసరాలకు అందుబాటులో ఉన్న భూముల సమగ్ర వివరాలను రెండు వారాలలోగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. బుధవారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అద్దంకి ఆర్డిఓ విజయజ్యోతి కుమారిలతో కలిసి దొనకొండ మెగా పారిశ్రామిక హబ్ లోని వివిధ బ్లాకులను సందర్శించారు. ఈ హబ్ లో పరిశ్రమల స్థాపనకు వచ్చిన ప్రతిపాదనలు, అవసరతలు, స్థానిక పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయా అంశాలపై తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. దొనకొండ ప్రాంతాన్ని 25వేల ఎకరాలతో పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే బీడీఎల్, ఏపీజిఈసి, భవ్య ఇండస్ట్రీ సంస్థలు ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు. బీడీఎల్ సంస్థ కోరిన స్థలం సమీపంలోనే హెయిర్ స్ట్రిప్ ఉండడంతో క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు తాను వచ్చినట్లు చెప్పారు. ఈ 25 వేల ఎకరాలతో కూడిన హబ్ లో భూసేకరణ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ, పట్టా, అసైన్డ్, పోరంబోకు తదితర రకాల భూముల సర్వేను కూడా రెండు వారాల్లోగా పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

**నీటి ఇబ్బందులు తొలగించాము :** దొనకొండ మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేసినవారికి బిల్లులను పూర్తిస్థాయిలో చెల్లించామన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా కూడా ఈ ప్రాంతానికి నీళు రప్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట ఎంపీడీవో వసంతరావు నాయక్, తహసిల్దార్ రమాదేవి, ఇతర అధికారులు ఉన్నారు.




www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా


# "ఖేత్ బచావో అభియాన్"కార్యక్రమం క్రింద రైతులకు అవగాహన కార్యక్రమం





**కురిచేడు,జూన్10.అక్షర టైమ్స్ :** కురిచేడు మండలంలోని కురిచేడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి వారి ఆధ్వర్యంలో బుధవారం "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం కింద సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. జి. రమేష్ మాట్లాడుతూ, దేశంలో అధిక రసాయన ఎరువుల వినియోగం జరుగుతున్న జిల్లాలలో ప్రకాశం జిల్లా కూడా ఒకటని తెలిపారు. రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, జీవ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు, పశువుల ఎరువులు మరియు వానపాముల ఎరువులు వంటి ప్రత్యామ్నాయ ఎరువులను వినియోగించాలని సూచించారు. అలాగే భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక మరియు నాణ్యమైన దిగుబడులు సాధించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని వివరించారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వ్యవసాయ అధికారి వి. శేషమ్మ మాట్లాడుతూ, రైతులు తమ సాగు భూమిలో కొంత భాగమైనా ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. అలాగే పిఎండిఎస్ విత్తనాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ యాప్‌లో నమోదు చేసుకోవాలని, ఫార్మర్ యాప్ ద్వారా లభించే సేవలు మరియు ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం యూరియా మరియు డి.ఎ.పి. ఎరువుల పంపిణీ ఏపీ ఏఐఎంఎస్ ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా జరుగుతోందని తెలిపారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయనున్న పంటల వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలియజేసి ఏపీ ఏఐఎంఎస్ లో నవీకరించుకోవాలని సూచించారు. రైతులు సాగు చేసిన పంటలకు సూచించిన మోతాదుల ప్రకారం మాత్రమే యూరియా మరియు డి.ఎ.పి. ఎరువులు అందించబడతాయని వివరించారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీపై జనుము మరియు జీలుగ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి డి-క్రిష్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బి.టి.ఎం. నాగభూషణం, వ్యవసాయ విస్తరణ అధికారి పి. రవికాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# శివప్రసాద్ స్మృతికి నివాళులర్పించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి,జూన్ 10. అక్షర టైమ్స్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ పార్లమెంటు సభ్యులు, రంగస్థల మరియు సినీ నటుడు, దర్శకుడు... అన్నిటినీ మించి నా బాల్యస్నేహితుడు, హితుడు అయిన కీ.శే. డాక్టర్ ఎన్. శివప్రసాద్ జయంతి సందర్భంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ.. శివప్రసాద్ స్మృతికి నివాళులర్పిస్తున్నాను అని దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

# బాలయ్య బాబుకు జన్మదిన శుభాకాంక్షలు




**దర్శి,జూన్10.అక్షర టైమ్స్ :** అన్న నందమూరి తారకరామారావు నటవారసులు, హిందూపురం శాసనసభ్యులు, సినీ నటులు, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ గా సామాజిక సేవలందిస్తున్న నందమూరి బాలయ్య బాబు కి జన్మదిన దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూములను "0.99" పైసలకే ప్రయివేట్ కంపెనీలకు దోచి పెట్టడం సరికాదు

**వైయస్సార్సిపి రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు**



**గోకవరం,జూన్10.అక్షర టైమ్స్ :** రాష్ట్రంలో కొనసాగుతున్న పాలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, మరీ ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలనే కాకుండా ఉద్యోగులను కూడా నమ్మించి మోసం చేయడం ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మారిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు విమర్శించారు.ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మ్యానిపెస్టో లో ఇస్తానన్న సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా అమలు చేయలేదని, యువతకు నెలకు 1500/- రూపాయలు, 45 సంవత్సరములు పైబడిన మహిళలకు సంవత్సరానికి 18000/- రూపాయలు ఇస్తానని యువతకను మహిళల, మాట విస్మరించారని, రెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్న కూటమి, యువతకు,మహిళలకు రెండు సంవత్సరాలకు గాను ఒక్కొక్కరికి 36000/-రూపాయలు బాకీ పడ్డారని ఇటువంటి విధానాలు ఛిగ్గుచేటని ఆయన త్రీవ్రంగా కూటమి ని విమర్శించారు.రాష్ట్రంలో 0.99 పైసలకే కంపెనీలకు భూములు దారాదత్తం చేయటం ఎంతవరకు సమంజసమని, ప్రజలు గమనిస్తున్నారని, వారు అమాయకులు కారని, మంత్రి లోకేష్ గారి మాటలు ఒక నియంత లాగా మాట్లాడుతున్నారని, నా ఇష్టం నేను మొత్తం భూమిని 0.99 పైసలకే కంపెనీలకు కట్టబెట్టతాననడం సరికాదని , ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలచే ఎన్నుకోబడిన మీరు ప్రజల అభిష్టాన్ని తెలుసుకుని కార్యాచరణలో బాగామవ్వాలని, అంతేగాని ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని త్వరలో సరైన గుణపాఠం చెబుతారని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 0.99 పైసలకే భూములిస్తే అదేవిధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి మూలస్తంభాలని అంటున్న చంద్రబాబు రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగికి ఆయా జిల్లాలలో ఇంటిని నిర్మించు కొనుటకు భూములను 0.99 పైసలకే ఇచ్చి ఆయన ఉదార స్వభావాన్ని చాటుకోవాలని కండెల్ల పెద్దిరాజు కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఉద్యోగుల బకాయిలు త్వరలోనే చెల్లించకపోతే మరో విప్లవానికి తెర తీయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి



**దర్శి,జూన్ 10.అక్షర టైమ్స్ :** ప్రధానిగా వరుసగా ఎన్నికై, అత్యధిక కాలం దేశాన్ని పాలించిన, రికార్డును సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ని అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం అని అన్నారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలో అజేయశక్తిగా సగర్వంగా నిలిపింది. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడం, స్వావలంబన, సాధికారత దిశగా దేశాన్ని నడిపించిన మోదీ సమర్థ నాయకత్వానికి జేజేలు అని లక్ష్మి అన్నారు.

# ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ శక్తివంతమైన దేశంగా నిలిచింది గోకవరం మండల బిజెపి నేతలు



**గోకవరం,జూన్10.అక్షర టైమ్స్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గోకవరంలో పురాతన శివాలయం అయిన పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాని మోదీకి మరింత శక్తి సామర్థ్యాలను ఆయురారోగ్యాలను ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఏపీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆదివిష్ణు తదితరులు మాట్లాడుతూ ఇంతవరకు దేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించిన ఘనత ప్రధాని మోదీకి దక్కిందని, ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి సాధారణ కార్యకర్తగా బిజెపిలో పనిచేసి ఇంతింతై వటుడింతై అన్నట్లుగా మూడుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడుసార్లు భారత ప్రధాన మంత్రిగా పనిచేసిన ఘన చరిత్ర మోడీకి మాత్రమే సాధ్యమైందని కరోనా వంటి సంక్షోభాన్ని విజయవంతంగా ఎదుర్కొని కరోనాకు వ్యాక్సిన్ని ఉత్పత్తి చేయించి దేశ ప్రజలందరికీ వ్యాక్సిన్ వేయించి కరోనాను నిర్మూలించిన ఘనత మోడీ ప్రభుత్వం సాధించిందని, పుల్వామా, పహల్గాం ప్రాంతాలలో భారత సైనికులను భారత పౌరులను నిష్కారణంగా రాక్షసత్వంగా హతమార్చిన నరరూప రాక్షసులైన టువంటి మతోన్మాద ఉగ్రవాద విషసర్పాల ను సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదేవ్ ల ద్వారా అంతమొందించి వాళ్లకు సహకరించిన పాకిస్తాన్ కు కూడా సరైనటువంటి గుణపాఠం చెప్పి భారత దేశము ప్రపంచంలోనే అతిపెద్ద శక్తివంతమైన దేశమని భారత్ శాంతిని కోరుకుంటుందని కానీ సహనాన్ని పరీక్షిస్తే భారత్ ధాటికి పాకిస్తాన్ లాంటి దేశాలు నిర్వీర్యమైపోతాయని చాటి చెప్పి భారత దేశ రక్షణలో రాజీలేని వైఖరి అవలంబించి దేశాన్ని శక్తివంతం చేసిన ధీరోదాత్తుడు నరేంద్ర మోడీ అని ఆయన నాయకత్వంలో ఈ దేశం మరింత సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని అందుకు కావలసిన శక్తి సామర్థ్యాలను ఆయురారోగ్యాలను పరమేశ్వరుడు ప్రధాని మోదీకి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకట రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డు మెంబర్ బత్తుల వెంకన్న బాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మామిడి వీర వెంకట సత్యనారాయణ, కామిశెట్టి నాగేశ్వరరావు, కుసుమంచి నాగేశ్వరరావు, పిల్లంగోరు పాపారావు, ఏగి సాంబశివ, ఏగి దుర్గాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**గిద్దలూరు,జూన్10.అక్షరటైమ్స్ :** గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం ఎమ్మెల్యే సినీ హీరో నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్బంగా గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కేక్ కట్ చేసి నంద మూరి అభిమానులకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించి బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. నటనలోనే కాకుండా బసవతారక కాన్సర్ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ, 50 ఏళ్లకు పైగా విలక్షణమైన నటనతో అలరిస్తున్న బాలకృష్ణ భవిష్యత్తుతో మరెన్నో చిత్రాలు చేయాలని గిద్దలూరు నియోజకవర్గ అభిమానుల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు మరియు తదితరులు పాల్గోనీ బాలయ్య కు శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్ట్ పిల్లలకు విద్యా సంస్థల్లో ప్రత్యేక రాయితీ కల్పించాలి



**మేడ్చల్,జూన్10.అక్షర టైమ్స్ :** ప్రతినిధి గోపగాని పాండు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో రోజురోజుకూ పెరుగుతున్న విద్యా రుసుముల కారణంగా పాత్రికేయ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య జిల్లా కార్యదర్శి బనావత్ రవి నాయక్ పేర్కొన్నారు. సమాజానికి నిరంతరం సేవలందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి ఆర్థిక పరిస్థితి మాత్రం ఆశాజనకంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలోని అనేక మంది పాత్రికేయులు తక్కువ ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటూ తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. అయితే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో అధికంగా వసూలు చేస్తున్న విద్యా రుసుములు వారి భుజాలపై అదనపు భారంగా మారాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి పాత్రికేయుల పిల్లలకు కనీసం యాభై శాతం వరకు విద్యా రుసుములో రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.అలాగే అర్హులైన ప్రతి పాత్రికేయుడికి గుర్తింపు కార్డులను వెంటనే జారీ చేసి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పాత్రికేయుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, వారి కుటుంబాలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని రవి నాయక్ కోరారు. ఈ మేరకు సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భార్యను గొడ్డలితో చంపిన భర్త



**కొమరోలు,జూన్10.అక్షర టైమ్స్ :** కొమరోలు మండలం, సర్వే రెడ్డి పల్లి గ్రామంలో జ్యోతి (32) అనే మహిళను భర్త దావీదు గొడ్డలితో హతమార్చాడు. అందిన సమాచారం ప్రకారం బుధవారం జ్యోతి అనే మహిళ ఉదయం ఆరు గంటల సమయంలో బహిర్భూమికి వెళ్ళింది. భర్త దావీదు భార్య జ్యోతి ని వెంబడించి గొడ్డలితో తలపై చేతులపై నరికి చంపాడు. సంఘటనా స్థలంలోనే జ్యోతి చనిపోయినట్టు సమాచారం. భార్యపై అనుమానంతో ఈ హత్య చేసినట్లు సమాచారం.

# వచ్చే నెల 10 న జాతీయ లోక్ అదాలత్




**గిద్దలూరు,జూన్10.అక్షర టైమ్స్ :** గిద్దలూరు మొదటి అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కే భరత్ చంద్ర జులై 11వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ గురించి పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గం లో ఉన్న ఆరు మండలాల పోలీస్ అధికారులతో జరిగిన సమావేశంలో రాజీపడదగిన క్రిమినల్ కేసులందు కక్షిదారులను గుర్తించి, వారి కేసులను రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయమును మరియు ధనమును ఆదా చేసుకుంటారని, అప్పీలు లేని అవార్డును పొందవలసినదిగా అవగాహన కల్పించాలని జడ్జి పోలీస్ అధికారులకు తెలియజేసారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్ నందు అన్ని రకముల సివిల్ కేసులు, భరణం, గృహహింస, చెక్ బౌన్స్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు మరియు న్యాయస్థానాల వరకు వెళ్ళని ప్రీ లిటిగేషన్ కేసులు రాజీ చేసుకుని, ప్రశాంతమైన జీవితమును గడపాలని ఆయన కక్షిదారులకు పిలుపునిచ్చారు. ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చర్యలు చేపట్టవలసినదిగా పోలీస్ అధికారులకు జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె.సురేష్, అర్థవీడు సబ్ ఇన్స్పెక్టర్ ఎం శివ నాంచారయ్య, గిద్దలూరు, బేస్తవారిపేట, కంభం, రాచర్ల కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా దేవిచౌక్ దుర్గమ్మ అలయంలో ప్రత్యేక పూజలు






**గోకవరం,జూన్10.అక్షర టైమ్స్ :** 12 సంవత్సరాల సుపరిపాలన, నమ్మకం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం 2026 జూన్ 10న నాటికీ మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ చరిత్రలో అత్యంత ఎక్కువ కాలం 4399 రోజులు భారత ప్రధాన మంత్రిగా సేవలందించిన సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి బుధవారం రాత్రి నరేంద్ర మోదీ పేరున ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ 4399 రోజులు ప్రధాన మంత్రిగా పని చేసి సరి కొత్త రికార్డును సృష్టించారన్నారు. ఆయనకు ఆరోగ్యకరమైన జీవితం ఉండాలని వారి అవసరం మన భారత దేశానికి ఎంతో ఉందన్నారు. భవిష్యత్తులో మరింత విజయవంతమైన సేవల కోసం మనం కూడా మన వంతు సహాయం ఆయనకు అందించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సెల్ టవర్ వద్దు

## గ్రామ సభలో 90% ప్రజల సంచలన తీర్మానం



**పెన్‌పహాడ్,జూన్10.అక్షర టైమ్స్ :** గ్రామ నివాస ప్రాంతాల మధ్య మొబైల్ సెల్ టవర్ ఏర్పాటుపై పెన్‌పహాడ్ గ్రామ ప్రజలు తిరుగుబాటు జెండా ఎగరేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల మధ్య నిర్మిస్తున్న ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చారు.బుధవారం అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" గ్రామ సభలో ఈ అంశంపై ప్రధాన చర్చ జరిగింది. గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్థానిక ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ సభలో సర్పంచ్ ఒగ్గు రవి ప్రజల నిర్ణయం కొరకు... "మన గ్రామంలో నివాసాల మధ్య ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని కొనసాగించాలా వద్దా" అని బహిరంగంగా అభిప్రాయాన్ని కోరారు. దీనికి స్పందించిన గ్రామస్తులు ఒక్కసారిగా ఉవ్వెత్తున లేచారు. సభకు హాజరైన వారిలో 90 శాతానికి పైగా ప్రజలు ఏకగ్రీవంగా చేతులెత్తి, తమ నిరసనను వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం మాకొద్దంటూ ఖరాఖండిగా తేల్చి చెప్పారు. రేడియేషన్ వల్ల భవిష్యత్తులో పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని, టవర్‌ను గ్రామానికి దూరంగా నిర్మించాలని డిమాండ్ చేశారు.గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు సానుకూలంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయమే సర్వోన్నతమైనదని వారు పేర్కొన్నారు. గ్రామ సభ ఏకగ్రీవంగా తీసుకున్న ఈ సంచలన తీర్పును, ప్రజాభిప్రాయాన్ని తాము పూర్తిగా గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆవేదనను, ఈ నిరసన తీర్మానాన్ని తూచా తప్పకుండా తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని వారు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి సతీష్, షేక్ సైదుల్, షేక్ అలీ సాహెబ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి,
కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

# బిల్డర్ల విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

## టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పటేల్

**శేరిలింగంపల్లి,జూన్10.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు బుధవారం టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) శ్రీ జితేష్ వి పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్ సంస్థ ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త సంస్కరణల వల్ల భవన నిర్మాపకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫెడరేషన్ కార్యనిర్వాహక సభ్యులు సీఎండీకి ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.భవన నిర్మాణాలు పూర్తయిన తర్వాత కూడా విద్యుత్ శాఖ స్టోర్లలో ట్రాన్స్ఫార్మర్లు, మీటర్లు సకాలంలో లభించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బిల్డర్లు సీఎండీకి వివరించారు. అలాగే అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ వల్ల వస్తున్న సాంకేతిక సమస్యలను, భవన నిర్మాణం పూర్తయిన తర్వాత కమర్షియల్ విద్యుత్ కనెక్షన్లను డొమెస్టిక్ (గృహ అవసరాల) కేటగిరీ




కింద మార్చడంలో జరుగుతున్న ఆలస్యాన్ని ఆయనకు క్షుణ్ణంగా వివరించారు.

**బిల్డర్స్ ఫెడరేషన్ ప్రధాన డిమాండ్లు ఇవే:**

గతంలో ఉన్న పద్ధతిలోనే డిపార్ట్‌మెంట్‌కు 10 శాతం ఎస్టిమేటెడ్ వ్యయాన్ని చెల్లించి, ప్రైవేటుగా ట్రాన్స్ఫార్మర్లు, పోల్స్, కండక్టర్లను సకాలంలో ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని బిల్డర్లకు తిరిగి కల్పించాలి.25 కేవీఏ, 60 కేవీఏ, 90 కేవీఏ మరియు 125 కేవీఏ విద్యుత్ కనెక్షన్లను పబ్లిక్ ట్రాన్స్ఫార్మర్ల ద్వారా కాకుండా, నేరుగా డీటీఆర్ (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్) ద్వారానే అనుమతించాలి.అండర్ గ్రౌండ్ కేబుల్ విధానం వల్ల ఇబ్బందులు ఉన్నందున, ఓవర్ హెడ్ లైన్స్ ద్వారానే డీటీఆర్‌లను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలి.బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు లేవనెత్తిన ప్రతి అంశంపై సీఎండీ జితేష్ వి పటేల్ సానుకూలంగా స్పందించారు. సమస్యలన్నింటినీ కూలంకషంగా చర్చించిన ఆయన, భవన నిర్మాపకులకు ఎలాంటి నష్టం జరగకుండా త్వరలోనే అన్ని సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని స్పష్టమైన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రావు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు జక్కా వెంకటరెడ్డి, జె. విద్యాసాగర్, బి.గోపాల్, కే.రాజారెడ్డి, పి.బి.ఎస్.విశ్వనాథం, వి. శ్రీనివాసరావు, ఆకుల సత్యనారాయణ, మధు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారతీరాజా ఆత్మకు శాంతి చేకూరాలి




**దర్శి,జూన్10.అక్షర టైమ్స్ :** ప్రముఖ దర్శకులు భారతీరాజా కన్నుమూశారని విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గుర్తుపాటి లక్ష్మి చింతించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. తమిళ, తెలుగు చిత్రాలపై భారతీరాజా తనదైన ముద్ర వేశారు అని అన్నారు. గ్రామీణ నేపథ్యం, పల్లె ప్రజల జీవనం, ప్రేమానుబంధాలను, టీనేజర్స్ కి ఉండే ఆకర్షణలు లాంటివి చూపించడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది. ఆయన తెలుగులో దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' ఇప్పటికీ చూడదగ్గ విధంగా ఉంటుంది అని ఆమె అన్నారు. ఆ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు ప్రేక్షకులను మెప్పించాయి. అన్నయ్య చిరంజీవి తో 'ఆరాధన' చిత్రం రూపొందించారు. అందులో 'అరె ఏమైంది...' అనే పాట ఎంతో ప్రాచుర్యం పొందింది. సున్నితమైన ప్రేమ, సెంటిమెంట్ కథలే కాకుండా 'ఎర్ర గులాబీలు', 'టిక్ టిక్ టిక్' లాంటి థ్రిల్లర్స్ తోను ప్రేక్షకులను మెప్పించారు. భారతీరాజా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని లక్ష్మి తెలిపారు.

# జర్నలిస్టుల ఇళ్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు

## చందానగర్‌లో మరో ఎకరం స్థలం కేటాయింపునకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ

## భూమిని సర్వే చేయాలని తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా ఆదేశం

**శేరిలింగంపల్లి,జూన్10.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** తెలంగాణ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని బుధవారం శేరిలింగంపల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనను కలుసుకున్నారు.శేరిలింగంపల్లి జర్నలిస్టుల దీర్ఘకాలిక ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినందుకు ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పణపై హర్షం ఇటీవల మియాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన ప్రసంగం ద్వారా శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, భూ కేటాయింపుల కోసం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడంపై జర్నలిస్టు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉన్నందున, చందానగర్‌లో ఇప్పటికే కేటాయించిన ఒక ఎకరా స్థలంతో పాటు, దాని పక్కనే ఖాళీగా ఉన్న మరో ఎకరా ప్రభుత్వ స్థలాన్ని కూడా కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యేను కోరారు.

**సొంతింటి కలను నిజం చేస్తా:** ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నలిస్టుల వినతిపై ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.చందానగర్‌లో జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన ఒక ఎకరం స్థలానికి వెంటనే సర్వే నిర్వహించాలని స్థానిక తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసారని గతంలో సబ్ స్టేషన్ కోసం కేటాయించిన పక్కనే ఉన్న మరో ఎకరా స్థలాన్ని కూడా, జర్నలిస్టుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సబ్ స్టేషన్‌ను వేరే ప్రాంతానికి బదిలీ చేయించారని.ఆ స్థలాన్ని కూడా జర్నలిస్టులకే కేటాయించేలా చర్యలు తీసుకుంటాం అన్నారు.



**అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే కలిసిన వారిలో ప్రముఖులు:**

ఎమ్మెల్యే గాంధీని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, అమృత్ గౌడ్, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్, జర్నలిస్టు నాయకులు గొడుగు శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెలాఖరుకు పిఠాపురంలో పనులు పూర్తిచేయాలి: కలెక్టర్




**కాకినాడ,జూన్10.అక్షర టైమ్స్ :** పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో పాడా పీడీ, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. ఈ నెలాఖరులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలను సిద్ధం చేయాలని సూచించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల చివరి వారంలో పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు.జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ పర్యటనను అధికారికంగా ఖరారు చేశారు. కలెక్టర్గా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తొలిసారి ఇక్కడ పర్యటిస్తుండటంతో, జిల్లా యంత్రాంగం ఈ పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పర్యటనలో భాగంగా వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సైబరాబాద్ సబ్-ఇన్‌స్పెక్టర్లకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక సదస్సు

## "జీవిత సవాళ్లను అవకాశాలుగా మలుచుకుంటేనే విజయాలు సాధ్యం

## సైబరాబాద్ సీపీ డా"ఎం.రమేష్





**గచ్చిబౌలి,జూన్10.అక్షర టైమ్స్:-ప్రతినిధి :** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సబ్-ఇన్‌స్పెక్టర్ల కోసం సీపీ ఆఫీస్ ఆడిటోరియంలో ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీ సుధీర్ సాండ్ర ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆయన సబ్-ఇన్‌స్పెక్టర్లకు వ్యక్తిత్వ వికాసం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణ, నాయకత్వ లక్షణాల పెంపు మరియు వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. పోలీసు విధుల్లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, మానసిక దృఢత్వంతో ఎలా పనిచేయాలో వివరించారు.

**సీపీ డా. ఎం. రమేష్ ప్రసంగంలోని ముఖ్య ముఖ్యాంశాలు:**

సమతుల్యత ముఖ్యం: ప్రతి పోలీస్ అధికారి ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, హెల్త్ మేనేజ్‌మెంట్‌తో పాటు కుటుంబ జీవితం, ఉద్యోగ బాధ్యతల మధ్య సమతుల్యతను పాటించడం ఎంతో ముఖ్యం.ఆత్మపరిశీలన: మంచి ఆలోచనలు, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలి. ప్రతి ఒక్కరూ తమను తాము ప్రతిరోజూ విశ్లేషించుకుంటూ భవిష్యత్ లక్ష్యాల దిశగా కృషి చేయాలి.పోలీస్ శాఖ ఒక విశ్వసనీయ బ్రాండ్: పోలీస్ వ్యవస్థకున్న నమ్మకాన్ని కాపాడుతూ.. నైతిక విలువలు, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథంతో పనిచేయాలి.సాంకేతికత - దర్యాప్తు: కేసుల దర్యాప్తులో నిజాయితీ, నిబద్ధతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి మెరుగైన ఫలితాలు సాధించాలి. విశ్లేషణాత్మక ఆలోచన, చట్టబద్ధతకు ప్రాధాన్యత ఇవ్వాలి.సవాళ్లే అవకాశాలు: జీవితంలో ఎదురయ్యే అవాంతరాలు, ఒత్తిళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. అపజయాలను పాఠాలుగా స్వీకరించి ముందుకు సాగాలి. "అపకారికి ఉపకారం" అనే నైతిక విలువను ఆచరిస్తూ సమాజంలో ఆదర్శవంతమైన అధికారులుగా నిలవాలి.ఎవరూ పరిపూర్ణులు కారని, నిరంతర అభ్యాసం, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథంతోనే ఉన్నత విజయాలు సాధించగలమని సీపీ స్పష్టం చేశారు. ఈ నైపుణ్యాల శిక్షణా కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి మరియు ఇతర ఉన్నత పోలీస్ అధికారులు, పెద్ద సంఖ్యలో సబ్-ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ క్యాన్సర్ బ్లాక్ పనులను పరిశీలించిన కలెక్టర్



**కాకినాడ,జూన్10.అక్షర టైమ్స్ :** కాకినాడ రెడ్ క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణ పనులను కలెక్టర్ హరేంధిర ప్రసాద్ బుధవారం పరిశీలించారు. గతేడాది డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేసిన ఈ బ్లాక్లో బంకర్లు, వైద్య సదుపాయాల పురోగతిని తనిఖీ చేశారు. జిల్లాలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించడంపై రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావును అభినందించారు.రూ.4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు రూ.2 కోట్ల విరాళాలు వచ్చాయని తెలిపారు.

# కాకినాడలో టీడీపీ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన నేతలు



**కాకినాడ,జూన్10.అక్షర టైమ్స్ :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల టీడీపీ కార్యాలయాలకు ప్రభుత్వం భూములు కేటాయించింది.ఇందులో భాగంగా కాకినాడలో కేటాయించిన 1.45 ఎకరాల భూమిని బుధవారం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ పరిశీలించారు.స్థలం వివరాలను సేకరించిన నేతలు, ఇక్కడ త్వరలోనే అన్ని హంగులతో జిల్లా పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తామని వెల్లడించారు.

# సమన్వయం చేసుకోని ప్రతి ఓటర్ తో అనుసంధానం అవ్వాలి

## ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశంలో శాసనసభ్యులు కొండబాబు




**కాకినాడ,జూన్10.అక్షర టైమ్స్ :** ప్రతి బూత్ లో విజయం సాధించే విధంగా ప్రతి ఓటర్ తో బూత్ లెవెల్ ఏజెంట్లు అనుసంధానం అవ్వాలని, ఓట్ల చేర్పులు, తొలగింపుల విషయంలో బిఎల్ఏ లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బుధవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు కాకినాడ సిటీ నియోజకవర్గం పరిధిలోని క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్, కో యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్, కో బూత్ కన్వీనర్ తో ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రతి ఓటర్ ముఖ్యమని, ప్రతి ఓటు విలువైనదని,ఎస్ఐఆర్ స్పెషల్ ఇంట.



# కృష్ణయ్యపై దాడిని ఖండించిన టీడీపీ దళిత నేతలు

## దళిత నేతపై కత్తులతో దాడి చేసిన వైసీపీ నేతలను శిక్షించాలి



**కావలి,జూన్10.అక్షర టైమ్స్ :** కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం గ్రామంలో టీడీపీ మాజీ సర్పంచ్, దళిత నాయకుడు అరగల కృష్ణయ్యపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ టీడీపీ ఎస్సీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై దాడులు కొనసాగితే చూస్తూ ఊరుకోబోమని, దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బుధవారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ, చెన్నాయపాలెం గ్రామానికి చెందిన వైసీపీ మాజీ ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ సోదరుడు, ఉపాధ్యాయుడు ఉమామహే శ్వరరావుతో పాటు మరికొందరు కలిసి కృష్ణయ్య, మరి కొందరు పై కత్తులతో దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటన వెనుక రాజకీయ కక్షలు ఉన్నాయని, దళిత నాయకులు ఎదగడాన్ని తట్టుకోలేకనే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టణ టీడీపీ కార్యదర్శి జ్యోతి బాబూరావు, ఎస్సీ సెల్ రూరల్ అధ్యక్షుడు నారుబోయిన ప్రభు దాసు, తదితరులు మాట్లాడుతూ, దళితులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చెన్నాయపాలెం మాజీ సర్పంచ్ కృష్ణయ్యపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే టీడీపీ నాయకులు, దళిత సంఘాలు ఊరుకోబోవని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో దళితులనే లక్ష్యంగా చేసుకుని అనేక వేధింపులు, దాడులు జరిగాయని బాబూరావు ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అదే ధోరణిని కొనసాగిస్తున్నారని విమర్శించారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. కృష్ణయ్య రాజకీయంగా ఎదుగుతున్నారనే కారణంతోనే ఆయనపై దాడి జరిగిందని ఆరోపించారు. కావాలనే ప్రణాళికాబద్ధంగా ఈ దాడికి పాల్పడ్డారని అన్నారు. గ్రామంలో టీడీపీ బలపడుతుండటాన్ని చూసి కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కృష్ణయ్య ఎంతో సౌమ్యుడు, ప్రజల కోసం పనిచేసే నాయకుడని అన్నారు. అలాంటి వ్యక్తిపై దాడి జరగడం బాధాకరమని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులు ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వద్దనే ఉన్నారని ఆరోపించారు. వారిని వెంటనే గుర్తించి పోలీసులకు అప్పగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు టీడీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఉన్నారు.

అక్షర టైమ్స్

# జెడ్పీ సమావేశంలో మత్స్యకారులకు తక్షణ సాయం అందించాలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





**నెల్లూరు,జూన్10.అక్షర టైమ్స్ :** నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, జిల్లా లోని శాసనసభ్యులు, జిల్లా ఉన్నతాధికారులు హాజరై వివిధ శాఖల పనితీరు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మత్స్యకారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న మత్స్యకార సేవ పథకం కింద అక్టోబర్ 15లోపు రిజిస్ట్రేషన్ చేయించుకున్న అర్హులైన లబ్ధిదారుల్లో కొంతమందికి వివిధ సాంకేతిక, కారణాల వల్ల ఆర్థిక సాయం జమ కాలేదని వివరించారు. ప్రత్యేకంగా కావలి నియోజకవర్గంతో పాటు జిల్లాలో దాదాపు 450 మంది మత్స్యకారులకు పథకం కింద అందాల్సిన ఆర్థిక సహాయం ఇప్పటికీ వారి ఖాతాల్లో జమ కాలేదని పేర్కొన్నారు. జీవనోపాధి కోసం సముద్రంపైనే ఆధారపడే మత్స్యకార కుటుంబాలకు ఈ సాయం ఎంతో కీలకమని, ఆలస్యం వల్ల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.అర్హులైన ఒక్క మత్స్యకారుడు కూడా ప్రభుత్వ సహాయానికి దూరం కాకూడదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను అధికారులు వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, అర్హులైన ప్రతి మత్స్యకారుడి ఖాతాలో సాయం జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశంపై జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, వారి సంక్షేమం కోసం అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.

# తహశీల్దార్ రామకృష్ణను మర్యాదపూర్వంగా కలిసిన ది గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు




**గోకవరం,జూన్10.అక్షర టైమ్స్ :** మండల కేంద్రమైన గోకవరంలో ది గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు తహశీల్దార్ పి రామకృష్ణ ఇటీవల ఇంఛార్జి తహశీల్దార్ గా ఉన్న రామకృష్ణ రెగ్యులర్ తహశీల్దార్ గా పదోన్నతిపై మరల గోకవరం రావడంతో గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి.దుర్గాబాబు, ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి ఎ. సింహాచలం, సభ్యులు టి.గణేష్,బి.ప్రశాంత్ కుమార్ లు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తో వారు ప్రెస్ క్లబ్ అభివృద్ధి పనులు పై చర్చించారు.

# సైబరాబాద్ పరిధిలో నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ జి.సృజన ఐఏఎస్





**శేర్లింగంపల్లి,జూన్10.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** కమిషనర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జి.సృజన ఐఏఎస్, జోనల్ కమిషనర్ శేర్లింగంపల్లి జోన్ నారాయణ్ అమిత్ ఐఏఎస్, మరియు సూపరింటెండింగ్ ఇంజనీర్ మరియు డిప్యూటీ కమిషనర్‌లతో కలిసి ఈరోజు జోన్ పరిధిలోని ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద మరియు సంతోష్ ధాబా వద్ద నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు క్షేత్రస్థాయిలో అంచనా నిర్వహించి, సమస్యలను గుర్తించి, డ్రైనేజీ పరిస్థితులను పర్యవేక్షించారు. వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యంగా ఉండేందుకు తక్షణ చర్యలు తీసుకునేలా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# కావలి డిఎస్పీ నీ కలిసిన డాక్టర్ మైనంపాటి



**కావలి,జూన్10.అక్షర టైమ్స్ :** కావలి డిఎస్పి వివి.రమణ కుమార్ ను నెల్లూరు జిల్లా జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మైనంపాటి ఏసురత్నం బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పి ని కలిసి పలు అంశాలపై మాట్లాడారు. కావలి రామ్మూర్తి పేటలో, ఆర్డీవో కార్యాలయం ఎదురు ప్రాంతంలో ఈనెల 17వ తేదీన జై భీమ్ రావు భారత్ పార్టీ కావలి నియోజకవర్గం కార్యాలయం ప్రారంభోత్సవం కానున్న సందర్భంగా పోలీస్ విభాగం నుంచి పర్మిషన్ కోరుతూ పరిశీలించ వలసిందిగా విన్నవించు కున్నట్లు తెలిపారు. అలాగే ఆరోజు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత న్యాయమూర్తి, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ జడ శ్రవణ్ కుమార్ విచ్చేయుచున్న సందర్భంగా కావలి డీఎస్పీ నీ ఆహ్వానించినట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు అనుచరులు, అభిమానులు ఉన్నారు.

# బాధితులను పరామర్శించడం లోమానవత్వాన్ని చూపిన వైఎస్ జగన్



**గోకవరం,జూన్10.అక్షర టైమ్స్ :** విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరిగినప్రమాదంలో మరణించిన వారికుటుంబాలను,మాజీ ముఖ్యమంత్రి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కలిసి వారికి ధైర్యాన్ని ఓదార్పు ను చూపించారని రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుల్లా ఏడుకొండలు అన్నారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆసుపత్రి లోకలిసి వారిని పరామర్శించి వారికిసహాయాన్ని ప్రకటించిన వైఎస్ జగన్ వారికి వారే సాటి అన్నట్టు వారి నిర్ణయం కనిపిస్తుందని తెలిపారు.అంతకుముందు స్టీల్ ప్లాంట్స్ లో మరణించిన వారి కుటుంబాల వద్దకు వెళ్లిన మంత్రి లోకేష్ కేవలం 25,లక్షలు నష్టపరిహారం ప్రకటించడం అక్కడున్న క్షతగాత్రులు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరిచారన్నారు.లోకేష్ మాట తీరు చూస్తే అందరినీ గాయపెట్టినట్టుగా ఉందని అక్కడకు వచ్చిన వారు గాయపడిన వారి కుటుంబాలతో లోకేష్ ప్రవర్తించిన తీరు అందరిని బాధించిందని తెలిపారు.అంతే కాక ఒక మంత్రి అనవలసిన మాటకాదన్నార వారిని ఉద్దేశించి మీకుటుంభాలలో చనిపోలేదుకదా అని అనకూడని మాట పలికిన లోకేష్ పట్ల తీవ్ర నిరసన తెలిపారు అన్నారు.వైఎస్ జగన్ తీరు లోకేష్ తీరు పోల్చి చూస్తేవైఎస్ జగన్ ప్రజల మనసును హత్తుకునేలా వారి తీరు ఉందని అందరూ గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు.వైఎస్ జగన్ ఎప్పుడూ ప్రజలహృదయాల లో నిండిఉంటాడని భాహ్యాట కంగా అంటున్నారని గుల్లాఏడుకొండలు తెలిపారు.

# రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్న రాచర్ల స్పందన విద్యాసంస్థల ప్రిన్సిపల్



**రాచర్ల,జూన్10.అక్షర టైమ్స్ :** రాష్ట్రంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయం అయిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నందు తిరుపతి లో బుధవారం జరిగిన 64వ స్నాతకోత్సవంలో స్పందన విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఎం. సుస్మిత రెడ్డి అరుదైన ఘనతను సాధించారు. 2021 పోస్ట్ గ్రాడ్యుయేషన్ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (ఆంగ్లం) బ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి యూనివర్సిటీలో మొదటి స్థానంలో నిలిచినందుకు గాను ఒక గోల్డ్ మెడల్ సుస్మిత రెడ్డి అందుకున్నారు.దానితో పాటు 2021 నుండి 2025 వరకు 5 సంవత్సరాలలోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆంగ్లం బ్యాచ్ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా మరో గోల్డ్ మెడల్‌ను పొందారు.అలాగే సుస్వీత రెడ్డి విద్యా ప్రతిభను గుర్తిస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మరో రెండు ప్రత్యేక బహుమతులను కూడా ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ బృందం ప్రకటించింది. రాచర్ల మండలంలోని ప్రముఖ స్కూల్ అయినా స్పందన స్కూలులో సుస్మిత రెడ్డి ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా స్పందన విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సుస్మిత రెడ్డికి అభినందనలు తెలుపుతూ ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వర్ధంతి వేడుకలు



**గోకవరం,జూన్10.అక్షర టైమ్స్ :** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, చీరాల పేరలా ఉద్యమం ద్వారా ఆంగ్లేయులను గడగడలాడించిన ఆంధ్రరత్న, స్వాతంత్ర్య సమరయోధుల్లో ప్రముఖుడు శ్రీ దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వర్ధంతిని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ తెలుగు నాట జానపద కళారూపాలు పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఎంతో కృషి చేసాడన్నారు. దేశం అంతా తిరిగి బ్రిటిష్ అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసాడని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ , మంగరాతీ పద్దరాజు, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఆదం మణికంఠ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి తెగిపడిన కరెంట్ వైర్

**విద్యుత్ షాక్‌తో రెండు నిండు ప్రాణాలు బలి**

**వీధిదీపం తీగ తెగిపడడంతో విద్యుదాఘాతం**

**హైదరాబాద్ పాతబస్తీలో దుర్ఘటన**

**ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్న మృతుడు మహ్మద్ అఫ్రోజ్**

**9వ తరగతి చదువుతున్న మరో మృతుడు జాఫర్**



మంగళవారం హైదరాబాద్ నగరంలో గాలిదుమారంతో కురిసిన భారీ వర్షం నిండుప్రాణాలను బలిగొంది. తెగిపడిన విద్యుత్ తీగ కారణంగా షాక్‌కు గురై ఇద్దరు మృతి చెందారు. ఈ దుర్ఘటన హైదరాబాద్ పాతబస్తీలో జరిగింది. పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్, ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం బండ్లగూడ పోలీసుస్టేషన్ పరిధిలోని జహంగీరాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ అఫ్రోజ్ (30), తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి మహ్మద్ జాఫర్ (15) ఒకే వీధిలో నివాసం ఉంటున్నారు.మంగళవారం సాయంత్రం చల్లని వాతావరణం ఉండగా హోటల్ నుంచి చాయ్ తీసుకురావాలని తల్లి ఖాజాబీ కోరడంతో మహ్మద్ అఫ్రోజ్ తన ఆటోలో జాఫర్‌ను ఎక్కించుకుని రాయల్ సీ హోటల్ వద్దకు వెళ్లాడు. అప్పటికే అక్కడి హైమాస్ట్ స్ట్రీట్ లైట్ స్తంభంపై ఉన్న తీగ భారీ వర్షానికి తెగి కింద పడింది. సమీపంలోని మ్యాన్‌హోల్ నుంచి నీరు ప్రవహిస్తుండడంతో ఆ ప్రాంతం పూర్తిగా వరదమయంగా మారింది. తీగ తెగిపడిన సమాచారాన్ని హోటల్ యజమాని జహంగీర్ స్థానిక మజ్లిస్ నాయకుడి ద్వారా విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశాడు.సంఘటన స్థలంలోకి ఎవరూ వెళ్లవద్దంటూ అందరినీ సమాచారం ఇస్తూ హెచ్చరిస్తుండగానే అఫ్రోజ్, జాఫర్‌లు వచ్చిన ఆటో అక్కడే ఆగింది. వీరిని చూసిన అందరూ రావొద్దంటూ భారీగా కేకలు పెట్టినా వర్షం కురుస్తున్న శబ్దానికి వారికి ఏం అర్థం కాలేదు. అందరూ చూస్తుండగానే ఆటోలోంచి కిందకు దిగిన జాఫర్ కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే అతడిని కాపాడబోయిన అఫ్రోజ్ కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడు. అఫ్రోజ్ అక్కడే మృతిచెందగా జాఫర్‌ను హస్పిటల్‌కు తరలిస్తుండగా కన్నుమూశాడు. తీగ ప్రమాదంగా ఉందని రెండు రోజుల కిందటే జీహెచ్ఎంసీ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ పలువురు స్థానికులు ఆరోపించారు.జాఫర్ తండ్రి మహ్మద్ అశ్వాక్ స్థానికంగా సెంట్రింగ్ పనిచేస్తుంటాడు. ఇతని సంతానం ఇద్దరు కూతుళ్లు, కుమారుడు జాఫర్. ఒక్కగానొక్క కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు ఆకాశాన్నంటాయి, వారంతా శోకసంద్రంలో మునిగిపోయారు. వివాహితుడైన మహ్మద్ అఫ్రోజ్‌కు ముగ్గురు సంతానం. ఆటో నడుపుతూ రోజువారి జీవించేవాడు. సంఘటన స్థలంలో అతడి మృతదేహాన్ని చూసి తన తల్లి గుండెలవిసేలా రోదించడం చూసేవాళ్లను తీవ్రంగా కలచివేసింది.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం - కేసు నమోదు



**కాప్రా,జూన్10.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో 19 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు జి. రుక్మిణి తన కుమార్తె జి. వర్ష (19) కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.జి. వర్ష పారామెడికల్ డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తి చేసి, కాప్రాలోని హై టెన్షన్ రోడ్డులో ఉన్న ఓ స్కిన్ కేర్ ఆసుపత్రిలో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తోంది. ప్రతిరోజూ విధులకు వెళ్లి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వస్తుండగా, జూన్ 9న విధులకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో ఆందోళన చెందారు. బంధువులు, స్నేహితులు మరియు తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి సమాచారం లభించకపోవడంతో తల్లి పోలీసులను ఆశ్రయించారు.అదృశ్యమైన యువతి ఎత్తు సుమారు 5 అడుగుల 4 అంగుళాలు. ఆమె తెలుగు, ఇంగ్లీష్, తమిళం, హిందీ భాషలు మాట్లాడగలదు. చివరిసారిగా ఇంటి నుంచి బయలుదేరినప్పుడు ఎల్లో కలర్ టాప్, వైట్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ మేరకు కుషాయిగూడ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

# ఇరాన్‌లో చిక్కుకున్న ఉత్తరాంధ్ర యువకులు

**ఆహారం, నీరు లేక నౌకలోనే నరకయాతన**

**పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌లో చిక్కుకుపోయిన యువకులు**

**బందర్ అబ్బాస్ పోర్టు సమీపంలో నిలిచిపోయిన నౌక**

**అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్న కుటుంబ సభ్యులు**




పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌లోని తీర ప్రాంతంలో ఉత్తరాంధ్రకు చెందిన పలువురు యువకులు చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలల తరబడి నౌకలోనే ఉండిపోవాల్సి వస్తోందని, సరైన ఆహారం, తాగునీరు కూడా అందక నరకయాతన అనుభవిస్తున్నామని వారు వీడియో ద్వారా తమ కుటుంబ సభ్యులకు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన వారి బంధువులను ఆందోళనకు గురిచేస్తోంది.విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చింతపల్లి పంచాయతీకి చెందిన కొమర సోమరాజు ప్రస్తుతం 'ఎంవీ పాస్కల్' అనే నౌకలో ట్రైనీ వైపర్‌గా పనిచేస్తున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టు సమీప యాంకరేజ్ ప్రాంతంలో ఈ నౌక నిలిచిపోయింది. దీంతో సిబ్బంది బయటకు రావడానికి, స్వదేశాలకు చేరుకోవడానికి ఎటువంటి అవకాశాలు లేకుండా పోయాయి.ఎంవీ పాస్కల్ నౌకలో మొత్తం 13 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో నలుగురు విదేశీయులు కాగా, మిగిలిన వారు భారతీయులు. ఉత్తరాంధ్రకు చెందిన కొమర సోమరాజుతో పాటు శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మానికి చెందిన జెర్రి విష్ణు, ఆమదాలవలసకు చెందిన దుర్గాప్రసాద్, పరిపతివానిపేటకు చెందిన పరపతి రమణ కూడా అక్కడే చిక్కుకుపోయారు. తమ పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారుతోందని వారు వీడియో ద్వారా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, వీరంతా ముంబయిలోని ఓ ఏజెంట్ ద్వారా ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లారు. ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. అయితే ఆరు నెలల ఒప్పందం పూర్తయినప్పటికీ యాజమాన్యం వారిని స్వదేశాలకు పంపే చర్యలు చేపట్టలేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. నౌక యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా దాదాపు నాలుగు నుంచి అయిదు నెలలుగా సరైన ఆహారం, తాగునీరు కూడా అందడం లేదని బాధితులు చెబుతున్నారు. మరోవైపు, కొమర సోమరాజుకు గత 12 నెలలుగా జీతం కూడా చెల్లించలేదని ఆయన తల్లిదండ్రులు వాపోతున్నారు. తమ పిల్లల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొన్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.బాధిత యువకులు పంపిన వీడియోలు ప్రస్తుతం కుటుంబ సభ్యుల మధ్య తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతంలో చిక్కుకున్న తమ వారిని కాపాడాలని, స్వదేశానికి తీసుకురావాలని, విదేశాంగ శాఖ తక్షణమే జోక్యం చేసుకోవాలని కుటుంబాలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాయి. పరిస్థితిపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు

**బ్రహ్మపురి కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల దృష్టికి వినతి**



**మల్లాపూర్,జూన్10.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు :** శక్తిసాయి నగర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, రహదారుల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ముందు కొచ్చారు. గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య, రవాణా ఇబ్బందులను వివరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మద శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుడి నరేందర్ రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు బొడ్డు నాగమల్లయ్య, షేక్ అన్వర్‌తో పాటు యాకుబ్ పాషా, పాటి రాజ్ రెడ్డి, బూడిద స్వామి గౌడ్, బీసా సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవికాంత్ గౌడ్, భూమల్ల లక్ష్మణ్, గురువయ్య పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కప్పర సాయి కిరణ్ గౌడు, కోయిగూర బాలరాజ్ గౌడ్, విజయ్ రెడ్డి, హెచ్‌బీ కాలనీ కాంగ్రెస్ నాయకులు రూపేందర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు.



## కలబందతో మెరిసే అందం మీ సొంతం ఎలా వాడాలంటే



అలోవెరాలో విటమిన్లు , ఫోలిక్ యాసిడ్, కోలిన్, %దీ1, దీ2, దీ3, దీ6, దీ%12 విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, క్రోమియం, సెలీనియం, సోడియం, ఐరన్, పొటాషియం వంటి దాదాపు 20 రకాల ఖనిజాలు ఉంటాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ఆయుర్వేదంలో కలబందకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో వ్యాధుల నివారణకు దీనిని ఔషధంగా వినియోగిస్తారు. కాబట్టి అలోవెరా జెల్ ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..

**అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

అలోవెరా జెల్ ముఖంపై ఫైన్ లైన్స్ సమస్య నుంచి బయటపడటానికి సులభమైన పరిష్కారం. దీన్ని చేతులు, ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంలో కొల్లాజెన్ స్థాయిలు పెరిగి చర్మం మెరుస్తుంది. దీన్ని రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.

**సూర్య కిరణాల నుంచి రక్షణ**

అలోవెరా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల దద్దుర్లు, ముఖం వాపు నుండి ఉపశమనం పొందవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల సూర్యకిరణాలు చర్మంపై ప్రభావం చూపవు. బయట ఎక్కువ పని చేసే వారు ఇంటికి వచ్చిన తర్వాత అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

### గుండె జబ్బుల బారిన పడొద్దంటే

## మీ వంటలో ఈ మార్పు తప్పక చేయండి



ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిలో చాలా మరణాలకు రక్తంలో కొవ్వు పేరుకుపోవడమే ప్రధాన కారణం అవుతోంది. మరి రక్తంలో కొవ్వు పేరుకోకూడదు అంటే మన ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా మనం వాడే వంట నూనె విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యం కచ్చితంగా మనం ఇంట్లో ఏ వంట నూనె ఉపయోగిస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అదేవిధంగా నూనె రకం ఏదైనా సరే దాన్ని ఎక్కువగా వినియోగించడం కూడా మన గుండె ఆరోగ్యానికి కీడు చేస్తుంది. నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల ముందుగా అధిక రక్తపోటు వచ్చి ఆ తర్వాత గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్లకు దారి తీస్తుంది. కాబట్టి మనం వంట నూనె రకంపైన మాత్రమేగాకుండా వంటల్లో వినియోగించే నూనె మోతాదు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని మేలైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నూనె విషయంలో వంటలో మార్పు చేయకపోతే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొన్ని నూనెలు చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడతాయని, వాటిని తీసుకోవడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. వేరుశెనగ నూనెతో కొలెస్ట్రాల్ పెరుగుతుందని అంటారు. కానీ ఇది అపోహ అని నిపుణులు అంటున్నారు.వేరుశనగ నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. వేరుశనగ నూనెలో విటమిన్ ఇ, ఫైటోస్టెరాల్ అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అధిక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నెలల తరబడి ఒకే నూనెను కాకుండా.. రెండు నెలలకు ఒకసారి నూనె రకాన్ని మారిస్తే బాగుంటుంది. అదేవిధంగా అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవిసె నూనెను వంటల్లో వాడితే శరీరంలో కొలెస్ట్రాల్‌తోపాటు మంట తగ్గుతుంది. అయితే అవిసె నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద మరిగించినా, ఫ్రిజ్‌లో పెట్టి కూల్ చేసినా దాని సహజ లక్షణాన్ని కోల్పోతుంది. కాబట్టి అలాంటి పొరపాటు చేయకూడదు.ఆలివ్ నూనె కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మన దేశంలో ఆలివ్ నూనె ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దానిని మధ్యప్రాచ్యం, మధ్యధరా దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి భారత్‌లో ఆలివ్ నూనె ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమతను బట్టి అరుదుగానైనా ఆలివ్ నూనెను వంటలో భాగం చేసుకోవడం ముఖ్యం. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కె ఉంటాయి. అంతేగాక ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది.

## మళ్లీ మళ్లీ పెరిగే దంతాలు



పాల దంతాలు ఊడిపోయి, వాటి స్థానంలో శాశ్వత దంతాలొస్తాయి. ఈ రెండో దంతాలు ఊడిపోతే కట్టుడు దంతాలు మినహా మరే మార్గమూ ఉండదు. కానీ తాజాగా జపాన్ శాస్త్రవేత్తలు మూడోసారి దంతాలు పెరిగే ఒక ఔషధాన్ని సృష్టించే ప్రయత్నంలో ఉన్నారు. ఆసక్తికరమైన ఈ అంశం గురించి తెలుసుకుందాం!రెండోసారి ఊడిపోయిన శాశ్వత దంతాల స్థానంలో, చిగుళ్ల నుంచి మూడో దంతాల సెట్ పెరగడం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి. కిటానో ఆస్పత్రి మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ కట్సు టకహాషి నాయకత్వంలోని పరిశోధకుల బృందం, దంతాల పెరుగుదలకు అవరోధంగా మారుతున్న యుఎసఏజి-1 అనే జన్యు ప్రొటీన్‌ను అడ్డుకునే ఔషధాన్ని అభివృద్ధి చేసింది. ఎలుకల మీద చేపట్టిన ప్రయోగాల్లో, ఈ ప్రొటీన్‌ను అణచివేయడం ద్వారా, కొత్త దంతాల పెరుగుదల విజయవంతంగా ఊపందుకోవడాన్ని పరిశోధకులు కనిపెట్టారు. 2013 నాటికి ఈ చికిత్సను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, మనుషుల మీద కూడా ఈ ప్రయోగాలను చేపట్టడానికి పరిశోధకులు సిద్ధపడుతున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, ఎన్నో కోట్ల మందికి మూడవ దంతాల సెట్ ప్రయోజనం దక్కుతుంది. దశాబ్దాల పునరుత్పాదక పరిశోధన ఆధారంగా నిర్మితమైన సైన్స్... షార్కులు, ఏనుగుల మాదిరిగానే మనుషులు కూడా సహజసిద్ధంగా పెరిగే బహుళ దంతాల సెట్‌ను కలిగి ఉంటారని పరిశోధకులు నమ్ముతున్నారు. డెంటల్ పల్ప్, ఎముకల పునరుత్పాదకతలో కొనసాగుతున్న అభివృద్ధి ఆధారంగా... జన్యుపరమైన కారణాల రీత్యా, ప్రమాదాల్లో, లేదా వార్ధక్యంతో కోల్పోయిన దంతాలను తిరిగి మొలిపించుకునే వీలు కలుగుతుందని పరిశోధకులు అంటున్నారు.

# "ప్రజా నాయకుడు"..

## మిక్చర్ ఆఫ్

**M - మోరాలిటీ (నీతి)**

**0 - ఆపిటమిజమ్ (ఆశావాదం)**

**D - డిటర్మినేషన్ (సంకలపం )**

**I - ఇండస్ట్రీ (పరిశ్రమ)**

## మోదీ..



నెహ్రూ రికార్డును అధిగమించి, అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన వ్యక్తిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం ప్రధానిగా పనిచేసిన జవహర్లాల్ నెహ్రూ రికార్డును అధిగమించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుస విజయాలు, రాజకీయ సుస్థిరతకు బలమైన నాయకత్వ లక్షణాలు, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, డిజిటల్ విప్లవం, మరియు పటిష్టమైన విదేశాంగ విధానం. శ్రీ నరేంద్ర మోదీ "సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్" మంత్రం తో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలన ను అందించే దిశ గా ఒక కొత్త మార్పు కు శ్రీకారం చుట్టారు. అంత్యోదయ .. లేదా వరుస లోని చివరి వ్యక్తికి కూడా పథకాలు మరియు సేవల ను అందించాలన్న ధ్యేయం తో ప్రధానమంత్రి త్వరిత గతిన మరియు భారీ ఎత్తున కృషి చేస్తున్నారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ నాయకత్వంలో, భారతదేశం లో అమిత వేగంగా పేదరిక నిర్మూలన జరుగుతున్నదని ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి.నీతి ఆయోగ్ యొక్క తాజా నివేదిక '2005-06 నుండి భారతదేశంలో బహుమితీయ పేదరికం' నుండి కనుగొన్న ప్రకారం, గత తొమ్మిదేళ్లలో దాదాపు 25 కోట్ల మంది బహుమితీయ పేదరికం నుండి తప్పించుకున్నారు. పేదరికం యొక్క అన్ని కోణాలను పరిష్కరించడానికి ప్రభుత్వం యొక్క ముఖ్యమైన కార్యక్రమాలకు ఈ అద్భుతమైన విజయానికి క్రెడిట్ దక్కుతుంది.ప్రస్తుతం, ప్రపంచం లో అతి పెద్దదైన ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ నిర్వహణ కు భారతదేశం వేదిక అయింది. 50 కోట్ల మంది భారతీయుల కు వర్తించే ఈ ఆయుష్మాన్ భారత్ పేదల కు, నవ్య మధ్యతరగతి ప్రజల కు భరించగల స్థాయి లో నాణ్యమైన వైద్యసేవలను సమకూర్చుతుంది. మోదీ మూడవ సారి తన గత పదవీకాలంలో వేసిన పునాదులపై, సాంకేతిక ఆవిష్కరణలు, అవస్థాపన అభివృద్ధి మరియు అంతర్జాతీయ దౌత్యంపై పునరుద్ధరణతో భారతదేశాన్ని ప్రపంచ శక్తి కేంద్రంగా నిలబెట్టాలని భావిస్తున్నారు. అపూర్వమైన మూడవ సారి శ్రీ మోదీ యొక్క శాశ్వతమైన విజ్ఞప్తిని మరియు దేశాన్ని గొప్ప శ్రేయస్సు మరియు స్థిరత్వం వైపు నడిపించడానికి మిలియన్ల మంది భారతీయులు ఆయనపై ఉంచిన నమ్మకాన్ని నొక్కి చెబుతుంది.ప్రధానమంత్రి, మోదీ గతంలో 2014 నుండి 2019 వరకు మరియు 2019 నుండి 2024 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేశారు. అక్టోబర్ 2001 నుండి మే 2014 వరకు విస్తరించిన తన పదవీకాలంతో గుజరాత్లో ఎక్కువ కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా కూడా ఆయన గుర్తింపు పొందారు.2014వ సంవత్సరం లోను, 2019వ సంవత్సరం లోను జరిగిన పార్లమెంట్ ఎన్నికల లో శ్రీ మోదీ భారతీయ జనతా పార్టీ కి రికార్డు స్థాయి లో విజయాల ను అందించారు. ఈ రెండు ఎన్నికల లో బిజెపి సంపూర్ణ మెజారిటీ ని సాధించింది. 1984 లో చివరి సారి గా ఒక రాజకీయ పార్టీ పార్లమెంటు లో సంపూర్ణ మెజారిటీ ని సాధించింది.నరేంద్ర మోదీ విదేశాంగ విధానం లో తీసుకున్న చొరవల వల్ల ప్రపంచం లోని అతి పెద్ద ప్రజాస్వామిక దేశం గా భారతదేశం యొక్క పూర్తి స్థాయి శక్తి సామర్థ్యాలు వినియోగం లోకి వచ్చాయి. ఎస్ఆర్ఆర్ సి (సార్క్) దేశాధినేత ల సమక్షం లో ప్రమాణస్వీకారం చే సి ప్రధాన మంత్రి గా తొలి పర్యాయం పాలన కు మోదీ నాంది పలికారు.పర్యాయం పదవీకాలం ప్రారంభోత్సవానికి బిఐఎమ్ ఎస్ టిఇసి (బిమ్స్ టెక్) దేశాధినేతల ను ఆహ్వానించారు. ఐక్య రాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ లో ఆయన ప్రసంగానికి ప్రపంచం యావత్తు ప్రశంసల జల్లులు కురిపించింది. సుదీర్ఘ విరామం అనంతరం వివిధ దేశాల లో ద్వైపాక్షిక పర్యటన తొలి భారత ప్రధాన మంత్రి గా ఆయన గుర్తింపు పొందారు. 17 సంవత్సరాల అనంతరం నేపాల్, 28 సంవత్సరాల అనంతరం ఆస్ట్రేలియా, 31 సంవత్సరాల అనంతరం ఫిజీ, 34 సంవత్సరాల అనంతరం సెశెల్స్, యుఎఇ లలో పర్యటించిన మొట్టమొదటి భారత ప్రధాన మంత్రి మోదీ. తొలి పదవీకాలం ప్రధాన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేయగానే మోదీ ఐక్య రాజ్య సమితి, బిఆర్ఐసిఎస్ (బ్రిక్స్), సార్క్, జి-20 శిఖరాగ్ర సమావేశాల లో పాల్గొన్నారు. ఆయా సమావేశాల సందర్భం గా ప్రపంచ ఆర్థిక, రాజకీయాంశాల పై భారతదేశం ప్రదర్శించిన చొరవలు, ప్రకటించిన అభిప్రాయాల కు విస్తృతమైన ప్రశంసలు వచ్చాయి.ప్రధాన మంత్రి మోది కి ఎన్నో అంతర్జాతీయ అత్యున్నత పౌర పురస్కారాలు లభించాయి. సౌదీ అరేబియా ఆయన కు తమ అత్యున్నత పౌర పురస్కారం సాష్ ఆఫ్ కింగ్ అబ్దులజీజ్ తో సత్కరించింది. మోదీ కి అత్యున్నత పౌర పురస్కారాల ను ప్రదానం చేసిన వివిధ దేశాల లో రష్యా (ద ఆర్డర్ ఆఫ్ హోలీ ఆపాస్సల్ యాండ్రూ ద ఫస్ట్), పాలస్తీనా (గ్రాండ్ కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తీన్), అఫ్గానిస్తాన్ (అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డ్), యుఎఇ (జయేద్ మెడల్), మాల్దీవ్స్ (రూల్ ఆఫ్ నిశాన్ ఇజ్జుద్దీన్) లు ఉన్నాయి. శాంతి కి, అభివృద్ధి కి చేస్తున్న కృషి కి గుర్తింపుగా మోదీ 2018 లో ప్రతిష్ఠాత్మకమైన సియోల్ శాంతి బహుమతి ని అందుకొన్నారు.యావత్తు ప్రపంచం సంవత్సరం లో ఒక రోజు ను "అంతర్జాతీయ యోగ దినం" గా పాటించాలన్న నరేంద్ర మోదీ పిలుపునకు ఐక్య రాజ్య సమితి లో అద్భుత స్పందన వచ్చింది. ప్రతి సంవత్సరం లో జూన్ 21వ తేదీ ని "ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ యోగ దినం"గా పాటించాలన్న తీర్మానాన్ని 177 సభ్యత్వ దేశాలు ముక్తకంఠం తో ఆమోదించాయి.మోదీ గుజరాత్ లోని ఒక చిన్న పట్టణం లో 17 సెప్టెంబర్ 1950 న జన్మించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల కోవ లోకి వచ్చే ఇతర వెనుకబడిన వర్గాలు తరగతి కి చెందింది ఆయన కుటుంబం. అదనం గా "ఒక్క రూపాయి దాచుకోగల సోమత" కూడా లేకపోయినా ప్రేమాభిమానాలకు కొదవ లేని అత్యంత నిరుపేద కుటుంబం లో ఆయన పెరిగారు. జీవితం యొక్క ఆరంభదశలో మోదీ ఎదుర్కొన్న కష్టాలు జీవితం లో శ్రమ విలువ తెలిసేలా చేశాయి. అలాగే పరిష్కారాని కి అవకాశం ఉన్న సామాన్య ప్రజల కష్టాలు ఏమిటో తెలిసేలా కూడా చేశాయి.మోదీ తన అద్భుతమైన ప్రజాకర్షక నాయకత్వంతో 2014, 2019 మరియు 2024 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి చరిత్ర సృష్టించారు.నెహ్రూ 4,398 రోజులు ప్రధానిగా పనిచేయగా, 2026 జూన్ 10 నాటికి మోదీ 4,399 రోజులు పూర్తిచేసుకో నున్నారు. 2014 మే 26న ప్రధానిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేసిన మోదీ, వరుసగా మూడుసార్లు ఆ పదవిలో కొనసాగుతున్నారు.జూన్ 10 నాటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకోన్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం..... అనేక కీలక సంస్కరణలు చేపట్టింది. వీటిలో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విప్లవం, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ), జీఎస్టీ, ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ మిషన్ ముఖ్యమైనవి. అలాగే పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల యోజన, జన్ ధన్ యోజన వంటి పథకాల ద్వారా దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది.ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలో భారత్ 30 కోట్ల వ్యాక్సిన్లు, 85,000 టన్నుల ధాన్యాన్ని పంపిణీ చేసింది.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కింద భారతదేశం..."ప్రపంచ శ్రేయస్సు కోసం ఒక శక్తిగా" ఆవిర్భవించిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు.భారతదేశం సుమారు 99 దేశాలకు 30 కోట్లకు పైగా 'మేడ్ ఇన్ ఇండియా' కోవిడ్-19 వ్యాక్సిన్లను, 15 దేశాలకు 85,000 టన్నులకు పైగా ఆహార ధాన్యాలను, 22,000 మందికి కృత్రిమ అవయవాలను అందించినట్లు తెలిపారు.మోదీ 21వ శతాబ్దపు నవభారత దార్శనికుడు:ప్రధాని నరేంద్ర మోదీ 21వ శతాబ్దపు నవభారత దార్శనికుడని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు. 'దేశమే ప్రథమం' అనే నినాదంతో, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా మోదీ దేశాన్ని స్వర్ణయుగం వైపు నడిపిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ విజయం, జవహర్లాల్ నెహ్రూ కన్నా గొప్పదని మాజీ ప్రధాని హెచ్ డీ దేవెగౌడ విశ్లేషించారు.నెహ్రూ కాలంలో రాజకీయ పోటీ తక్కువగా ఉండేదని, కానీ నేడు వేల పార్టీల పోటీ, 24 గంటల మీడియా పరిశీలనను తట్టుకుని మోదీ నిలుస్తున్నారని తెలిపారు.మోదీ కేబినెట్లో 27 మంది ఓబీసీ, 10 మంది ఎస్సీ, 5 గురు ఎస్టీ మంత్రులు ఉన్నారని, ఇది సామాజిక వైవిధ్యానికి అద్దం పడుతోందని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు అమలు చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కోల్ సెక్టార్లో అవినీతికి తావులేదని, కోల్ వినియోగంలో భారత్ రెండో స్థానంలో ఉందని కిషన్ రెడ్డి వెల్లడించారు.మోదీకి అమెరికన్ సింగర్ విషెస్అత్యధికకాలం పదవిలో కొనసాగిన పీఎం మోదీకి ప్రముఖ హాలీవుడ్ సింగర్ మేరీ మిల్బెన్ శుభాకాంక్షలు తెలిపారు. '140జతీ ప్రజల ఐక్యత, పురోగతి, ఆకాంక్షలకు ఇది నిదర్శనం. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి పీఎం దార్శనికత ఎంతో ఉపయోగపడింది' అని పేర్కొన్నారు. ఆమె 2020లో ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని, దీపావళికి ఓ డివోషనల్ సాంగ్ను ఆలపించారు. 2023లో మోదీ పాదాలకు నమస్కరించి గౌరవాన్ని చాటుకున్నారు.

**పీఎం మోడీ పాలన పుష్కర సంబరాలు:**

భారత ప్రధానిగా పీఎం మోడీ బాధ్యతలు చేపట్టి నేటికి పుష్కరకాలం పూర్తయిన సందర్భంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందూ సమ్మేళన సంఘం సభ్యులు కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున జిల్లాలో పట్టణ, రూరల్ గ్రామాల్లో ప్రముఖలయాల్లో పూజ నిర్వహించరు.

**అభివృద్ధి పథంలో దూసుకుపోతూ ప్రపంచ పటంలో**

భారతదేశానికి గుర్తుంపు తెచ్చిన దేశ ప్రధానగా ప్రధాని మోడీ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అలాగే చరిత్రలో అన్ని సంవత్సరాలు పాటు దేశ ప్రధానిగా పాలించిన వారు చరిత్రలో లేరని ,బీజేపి దేశాభివృద్ధి పరుగులు తీస్తోందని..భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం పనిచేసిన ప్రధానిగా రికార్డు సృష్టించిన నరేంద్ర మోదీకి ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ అభినందనలు తెలిపారు. ఇటీవల రోమ్లో మోదీని కలవడం సంతోషాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల భవిష్యత్తు కోసం, కొత్త అవకాశాల సృష్టికై తామిద్దరం కలిసి 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' ప్రారంభించామని, ఇది 2 దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నెహ్రూ రికార్డును అధిగమించి, అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచిన మోదీదప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం ప్రధానిగా పనిచేసిన జవహర్లాల్ నెహ్రూ రికార్డును అధిగమించరు.నెహ్రూ 4,398 రోజులు ప్రధానిగా పనిచేయగా, 2026 జూన్ 10 నాటికి మోదీ 4,399 రోజులు పూర్తిచేసుకోనున్నారు.2014 మే 26న ప్రధానిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేసిన మోదీ, వరుసగా మూడుసార్లు ఆ పదవిలో కొనసాగుతున్నారు.జూన్ 10 నాటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకోన్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. అనేక కీలక సంస్కరణలు చేపట్టింది. వీటిలో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విప్లవం, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ), జీఎస్టీ, ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ మిషన్ ముఖ్యమైనవి. అలాగే పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల యోజన, జన్ ధన్ యోజన వంటి పథకాల ద్వారా దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది.ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలో భారత్ 30 కోట్ల వ్యాక్సిన్లు, 85,000 టన్నుల ధాన్యాన్ని పంపిణీ చేసింది.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కింద భారతదేశం.."ప్రపంచ శ్రేయస్సు కోసం ఒక శక్తిగా" ఆవిర్భవించిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు.భారతదేశం సుమారు 99 దేశాలకు 30 కోట్లకు పైగా 'మేడ్ ఇన్ ఇండియా' కోవిడ్-19 వ్యాక్సిన్లను, 15 దేశాలకు 85,000 టన్నులకు పైగా ఆహార ధాన్యాలను, 22,000 మందికి కృత్రిమ అవయవాలను అందించినట్లు తెలిపారు.

**మోదీ 21వ శతాబ్దపు నవభారత దార్శనికుడు:**

ప్రధాని నరేంద్ర మోదీ 21వ శతాబ్దపు నవభారత దార్శనికుడని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు. 'దేశమే ప్రథమం' అనే నినాదంతో, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా మోదీ దేశాన్ని స్వర్ణయుగం వైపు నడిపిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ విజయం, జవహర్లాల్ నెహ్రూ కన్నా గొప్పదని మాజీ ప్రధాని హెచ్ డీ దేవెగౌడ విశ్లేషించారు.నెహ్రూ కాలంలో రాజకీయ పోటీ తక్కువగా ఉండేదని, కానీ నేడు వేల పార్టీల పోటీ, 24 గంటల మీడియా పరిశీలనను తట్టుకుని మోదీ నిలుస్తున్నారని తెలిపారు.మోదీ కేబినెట్లో 27 మంది ఓబీసీ, 10 మంది ఎస్సీ, 5 గురు ఎస్టీ మంత్రులు ఉన్నారని, ఇది సామాజిక వైవిధ్యానికి అద్దం పడుతోందని ఆయన ప్రశంసించారు.

**మోదీ 12 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు అమలు చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కోల్ సెక్టార్లో అవినీతికి తావులేదని, కోల్ వినియోగంలో భారత్ రెండో స్థానంలో ఉందని కిషన్ రెడ్డి వెల్లడించారు.

**మోదీ పాలనలో దేశ గతిని మార్చే నిర్ణయాలు ఇవే:**

ప్రధాని మోదీ 4,399 రోజుల పాలనలో దేశ గతిని మార్చే ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో 500 ఏళ్ల ఎదురుచూపుల తర్వాత రామమందిర నిర్మాణం, ప్రపంచంలోనే అతిపెద్ద పేమెంట్ సిస్టమ్ యూపీఐ, నక్సల్ ఫ్రీ ఇండియా, వందేభారత్ రైళ్లు ప్రవేశపెట్టారని ట్వీట్ చేశారు. రైతులు, మహిళలు, యువత, చిన్నవ్యాపారులు ఇలా అన్ని వర్గాలు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు.

**మోదీకి అమెరికన్ సింగర్ విషెష్**

అత్యధికకాలం పదవిలో కొనసాగిన పీఎం మోదీకి ప్రముఖ హాలీవుడ్ సింగర్ మేరీ మిల్బెన్ శుభాకాంక్షలు తెలిపారు. '140జతీ ప్రజల ఐక్యత, పురోగతి, ఆకాంక్షలకు ఇది నిదర్శనం. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి పీఎం దార్శనికత ఎంతో ఉపయోగపడింది' అని పేర్కొన్నారు. ఆమె 2020లో ఇండియా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని, దీపావళికి ఓ డివోషనల్ సాంగ్ను ఆలపించారు. 2023లో మోదీ పాదాలకు నమస్కరించి గౌరవాన్ని చాటుకున్నారు.మోదీ పాలనలో దేశ గతిని మార్చే నిర్ణయాలు ఇవే:ప్రధాని మోదీ 4,399 రోజుల పాలనలో దేశ గతిని మార్చే ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో 500 ఏళ్ల ఎదురుచూపుల తర్వాత రామమందిర నిర్మాణం, ప్రపంచంలోనే అతిపెద్ద పేమెంట్ సిస్టమ్ యూపీఐ, నక్సల్ ఫ్రీ ఇండియా, వందేభారత్ రైళ్లు ప్రవేశపెట్టారని ట్వీట్ చేశారు. రైతులు, మహిళలు, యువత, చిన్నవ్యాపారులు ఇలా అన్ని వర్గాలు లబ్ధి పొందుతు న్నాయని చెప్పారు.నరేంద్ర మోదీ "ప్రజా నాయకుడు". సామాన్య ప్రజల సమస్యల ను తీర్చడానికి, వారి సంక్షేమాని కి పాటు పడేందుకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. ప్రజలతో మమేకం కావడం, వారి ఆనందం, విచారాలన్నింటిలో భాగస్వామి కావడంలో మోదీ ఆనందాన్ని, తృప్తి ని అనుభవిస్తారు. అందుకోసం ఆయన నిరంతరం ఆన్ లైన్ లో ఉండి ప్రజల తో "వ్యక్తిగత అనుసంధానా"న్ని ఏర్పాటు చేసుకొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం పట్ల విశేషమైన మక్కువ గల నాయకునిగా మోదీ కి ప్రత్యేక గుర్తింపు ఉంది. వెబ్ సహాయం తో ప్రజల జీవితాల లో మార్పునకు ఆయన శ్రీకారం చుట్టారు. ఫేస్ బుక్, ట్విటర్, ఇన్ స్టాగ్రామ్, సౌండ్ క్లౌడ్, లింక్ డ్ ఇన్, వీబో ల వంటి భిన్న సామాజిక మాధ్యమాల వేదికల పైన ఆయన చాలా చురుకు గా ఉంటూ, ప్రజల తో భావాలను పంచుకొంటూ ఉంటారు.రాజకీయాలకు ఆవల, రచనా వ్యాసంగాన్ని మోదీ ఇష్టపడతారు. ఆయన పేదరికం సహా, పలు అంశాల పైన పుస్తకాలు వ్రాశారు. ఆయన ప్రతి రోజు యోగా చేస్తారు. ఇది ఆయన కు యోగా శారీరిక దార్ఢ్యాన్ని, మానసిక దృఢత్వాన్ని ప్రసాదించడం తో పాటు ఎల్లప్పుడు ఎంతో వేగవంతమైన కార్యకలాపాలతో తలమునకలుగా ఉండే ఆయన లో ప్రశాంతి తాలూకు శక్తి ని కూడాను నింపుతూ వుంటుంది.



సామాజిక శాస్త్ర వేత, కవి & రచయిత
డా. మేడపాటి ఇమ్మానుయేల్

డా"మేడపాటి ఇమ్మానుయేల్

# జీతాల కంటే వేగంగా పెరుగుతున్న ఖర్చులు

**పార్ట్ టైం చేయకపోతే పూటగడవట్లేదని భోరుమంటున్న ఉద్యోగులు**

**దేశంలో క్రమంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఇప్పుడు సాధారణ ప్రజల దైనందిన జీవితాన్నే కాకుండా**

వారి వృత్తి, ఉద్యోగ నిర్ణయాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, రవాణా ఖర్చులతో సహా రోజువారీ జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోవడంతో, తమ ప్రస్తుత జీతాలు మునుపటిలా ఆర్థిక భరోసా ఇవ్వడం లేదని అత్యధిక శాతం మంది ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరుత్సాహకర పరిస్థితుల వల్ల అదనపు ఆదాయ మార్గాలను వెతుక్కోవడం, ఎక్కువ ప్యాకేజీలు ఇచ్చే కంపెనీలకు మారడం, అలాగే ఖరీదైన మహానగరాలను వదిలి చిన్న నగరాలకు తరలివెళ్లడం వంటి కీలక మార్పులకు ఉద్యోగులు సిద్ధమవుతున్నారు. ప్రముఖ ఉద్యోగ నియామక వేదిక 'ఇండీడ్' నిర్వహించిన తాజా సర్వేలో ఈ సంచలన విషయాలు వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా 1,200 మందికి పైగా ఉద్యోగులు, 1,000 కి పైగా కంపెనీల యాజమాన్యాల నుండి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ సర్వే నివేదిక ప్రకారం.. ప్రస్తుత కార్పొరేట్ రంగంలో అత్యధిక శాతం మంది ఉద్యోగులు తక్కువ జీతాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దాదాపు 68 శాతం మంది ఉద్యోగులు తమ ప్రస్తుత ఆదాయంతో నెలవారీ జీవన వ్యయాలను సౌకర్యవంతంగా తీర్చలేకపోతున్నామని స్పష్టం చేశారు. దీనిని బట్టి జీతాల పెరుగుదల వేగానికి, మార్కెట్లో వస్తువుల ధరల పెరుగుదల వేగానికి మధ్య ఉన్న అంతరం అంతకంతకూ విస్తరిస్తోందని స్పష్టమవుతోంది. కేవలం 13 శాతం మంది ఉద్యోగులు మాత్రమే తమ ఆదాయం ప్రస్తుత సౌకర్యవంతమైన జీవితానికి సరిపోతుందని చెప్పగా, మిగిలిన వారిలో 32 శాతం మంది ఏదో ఒక రకంగా నెట్టుకొస్తున్నారు. మరో 24 శాతం మంది తమ ఆర్థిక పరిస్థితిని నిర్వహించడం కష్టంగా మారుతోందని అంగీకరించగా, 12 శాతం మంది ఉద్యోగులు తాము తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 72 లక్షల ప్యాకేజీకి 'నో' చెప్పిన టెక్కీ.. వైరల్ అవుతున్న అసలు కారణాలు ఇవే! ఈ ఆర్థిక ఇబ్బందులు ప్రజల మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.



సర్వేలో పాల్గొన్న వారిలో 41 శాతం మంది ఉద్యోగులు రెండు సంవత్సరాల క్రితం కంటే ఇప్పుడు తాము ఎక్కువ ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు అంగీకరించారు. ఆహారం, గృహ వసతి, వైద్యం మరియు విద్య వంటి ప్రాథమిక అవసరాల ఖర్చులు మధ్యతరగతి కుటుంబాల పొదుపును పూర్తిగా హరించివేస్తున్నాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఈ కారణంగా కేవలం ఒకే ఉద్యోగంపై వచ్చే జీతంపై ఆధారపడి తమ భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడం అసాధ్యంగా మారుతుండటంతో, 'అదనపు ఆదాయం' అనేది ఒక లగ్జరీగా కాకుండా నేటి కాలపు ముఖ్య అవసరంగా మారింది. సర్వే ప్రకారం ఇప్పటికే 14 శాతం మంది ఫ్రీలాన్సింగ్ లేదా ఇతర సైడ్ బిజినెస్‌ల ద్వారా క్రమం తప్పకుండా అదనపు ఆదాయాన్ని సంపాదిస్తుండగా, మరో 19 శాతం మంది అప్పుడప్పుడు పార్ట్ టైమ్ పనులు చేస్తున్నారు. దీనికి తోడు 24 శాతం మంది ఉద్యోగులు భవిష్యత్తులో అదనపు ఆదాయ మార్గాన్ని ప్రారంభించాలని యోచిస్తున్నారు. అంటే, మొత్తంగా 60 శాతం మంది ఉద్యోగులు కేవలం వార్షిక జీతాల పెంపు (అప్రైజల్స్) కోసం ఎదురుచూడకుండా సొంతంగా ప్రత్యామ్నాయ మార్గాలను సృష్టించుకుంటున్నారు. ఈ జీవన వ్యయాల భారం మెట్రో నగరాల పట్ల ఉద్యోగుల్లో ఉన్న మోజును క్రమంగా తగ్గిస్తోంది. సర్వేలో 39 శాతం మంది గృహసముదాయాల అద్దెలను తమ అతిపెద్ద సవాలుగా పేర్కొనగా, 27 శాతం మంది ట్రాఫిక్ సమస్యలు మరియు సుదీర్ఘ ప్రయాణాల వల్ల విసిగిపోతున్నట్లు చెప్పారు. ఈ ఇబ్బందుల కారణంగా మెట్రో నగరాల్లో నివసిస్తున్న 54 శాతం మంది ఉద్యోగులు, తమకు గనుక సమానమైన కెరీర్ అవకాశాలు లభిస్తే టైర్-2, టైర్-3 నగరాలకు (చిన్న నగరాలు) మారిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ సరికొత్త ధోరణి ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఉద్యోగులలో అత్యంత స్పష్టంగా కనిపించగా, ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు నగరాల వారు సైతం ఈ మార్పునకు మొగ్గు చూపుతున్నారు. ఉద్యోగుల ఆలోచనలకు తగ్గట్టుగానే 43 శాతం మంది యజమానులు కూడా తమ నియామక వ్యూహాలను మార్చుకుంటూ, ప్రతిభను ఆకర్షించడానికి టైర్-2, టైర్-3 నగరాలు ఇప్పుడు తమకు అత్యంత ముఖ్యమైనవిగా మారుతున్నాయని అంగీకరించారు. ఈ మారుతున్న కాలంలో ఉద్యోగాన్ని ఎంచుకునేటప్పుడు కేవలం అధిక జీతాలే కాకుండా, ఉద్యోగ భద్రతకు అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. సర్వేలో 41 శాతం మంది ఉద్యోగ స్థిరత్వం మరియు భద్రతను ముఖ్యమైన అంశంగా పేర్కొనగా, 30 శాతం మంది మాత్రమే అధిక జీతాలు మరియు మెరుగైన ప్యాకేజీలను కోరుకున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన నగరాలు మరియు మెరుగైన 'వర్క్-లైఫ్ బ్యాలెన్స్' (పని-జీవిత సమతుల్యత) కూడా నేటి తరం ఉద్యోగులకు ప్రాధాన్యత అంశాలుగా మారాయి. అయితే ఈ సర్వే ఒక విచిత్రమైన కార్పొరేట్ వైరుధ్యాన్ని కూడా బయటపెట్టింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల తమ సిబ్బంది తీవ్రంగా నష్టపోతున్నారని 73 శాతం కంపెనీలు అంగీకరించాయి. అలాగే ఉద్యోగుల జీతాల అంచనాలు పెరుగుతున్నాయని 56 శాతం యజమానులు స్పష్టం చేశారు. అయినప్పటికీ, తమ ఉద్యోగులపై పడుతున్న ఈ ఆర్థిక భారాన్ని తగ్గించడానికి లేదా సహాయపడటానికి దాదాపు 77 శాతం కంపెనీలు ఎలాంటి కొత్త రాయితీలను, అలవెన్సులను లేదా ప్రత్యేక ఆర్థిక ప్రయోజనాలను ప్రకటించకపోవడం గమనార్హం. దేశంలో మారుతున్న ఈ ఉద్యోగ వాతావరణం భవిష్యత్తులో కంపెనీల నియామకాలను, నగరాల విస్తరణను పూర్తిగా మార్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇరాన్ యుద్ధంపై ట్రంప్ కీలక ప్రకటన

గంటల వ్యవధిలోనే భారీ వైమానిక, క్షిపణిలతో టెహ్రాన్ మీద యుఎస్ మిలిటరీ దాడులు పశ్చిమ ఆసియాలో శాంతి ఆశలు కల్పిస్తూ కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ఒక్కసారిగా ముక్కలైంది. వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిలో అమెరికాకు చెందిన అధునాతన 'అపాచీ' దాడి హెలికాప్టర్‌ను టెహ్రాన్ (ఇరాన్) కూల్చివేసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధృవీకరించిన కొద్ది గంటల్లోనే.. అమెరికా సైన్యం ఇరాన్‌పై భారీ వైమానిక, క్షిపణి దాడులను ప్రారంభించింది. ఈ ఆకస్మిక దాడి ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయడమే కాకుండా, పశ్చిమ ఆసియాలో శాంతి ప్రయత్నాలకు గట్టి ప్రతిఘటన ఇచ్చింది. ఈ ప్రతికార చర్యలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏబీసీ న్యూస్‌తో మాట్లాడుతూ.. ఇరాన్ చర్యకు మా ప్రతిస్పందన చాలా బలంగా, అత్యంత శక్తివంతంగా ఉండాలని నేను గట్టిగా నమ్మాను, ఈ దాడులు కూడా సరిగ్గా అలాంటివేనని వ్యాఖ్యానించారు. అమెరికా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇరాన్‌కు చెందిన ఒక వన్-వే అటాక్ (ఆత్మాహుతి) డ్రోన్ దాడి వల్లే అమెరికా అపాచీ హెలికాప్టర్ కూలిపోయింది. అయితే, హెలికాప్టర్ ప్రమాదంలో చిక్కుకున్న ఇద్దరు అమెరికా పైలట్లను అమెరికా నావికాదళానికి చెందిన ఒక ఉపరితల డ్రోన్ సముద్రం నుండి సురక్షితంగా రక్షించిందని, వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని సైనిక వర్గాలు తెలిపాయి. వాల్ స్ట్రీట్ జర్నల్‌తో మాట్లాడిన ట్రంప్.. పైలట్లు క్షేమంగా ఉన్నందున హెలికాప్టర్ ఘటన 'పెద్ద విషయం కాదని' ఒకవైపు చెబుతూనే, మరోవైపు ఇరాన్ రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడటం గమనార్హం. ఈ దాడుల తీవ్రతను ఇరాన్ ప్రభుత్వ మీడియా సైతం ధృవీకరించింది. హార్ముజ్ జలసంధిలోని అత్యంత కీలకమైన ఖేష్మ్ ద్వీపంతో పాటు, సిరిక్ ఓడరేవు నగరంపై అమెరికా క్షిపణులతో విరుచుకుపడిందని ఇరాన్ పేర్కొంది. మిలిటరీకి ఎదురుదెబ్బ.. హార్ముజ్ జలసంధి సమీపంలో కుప్పకూలిన అపాచీ హెలికాప్టర్.. అసలేం జరిగింది.. అలాగే సమీపంలోని బందర్ అబ్బాస్, జలసంధి ప్రవేశ ద్వారమైన జాస్క్ కౌంటీ పరిసరాల్లో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయని




స్థానిక నివాసితులు తెలిపారు. హార్ముజ్ జలసంధి చుట్టూ అమర్చిన అనేక ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థలు రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అమెరికా సైనిక కేంద్ర కమాండ్ ఈ మిషన్‌ను "ఇరాన్ యొక్క అన్యాయమైన దురాక్రమణకు అనుపాత ప్రతిస్పందన" గా అభివర్ణించింది. అమెరికా దాడుల అనంతరం ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఎక్స్ వేదికగా స్పందిస్తూ, తమ దేశంపై జరిగిన ఏ దాడిని లేదా బెదిరింపును అయినా జవాబు లేకుండా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఆ ప్రాంతంలోని విదేశీ బలగాలు (అమెరికా సైన్యం) ప్రమాదాలు లేదా ఎదురుకాల్పుల్లో చిక్కుకునే అవకాశం ఉందని, అలాంటి ముప్పులను తగ్గించుకోవాలంటే వాళ్ళు వెంటనే ఇక్కడి నుండి వెళ్లిపోవడమే ఉత్తమ పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు. అయితే, గత 24 గంటల్లో ఎలాంటి దాడులు జరగలేదని ఇరాన్ సైనిక మూలాలు కొన్ని నివేదించినప్పటికీ, శత్రువు మళ్లీ తమను రెచ్చగొడితే నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించాయి. మరోవైపు, పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు ఇజ్రాయెల్ చర్యలు కూడా అడ్డుకట్ట వేస్తున్నాయి. ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లాపై పోరాటాన్ని ఆపడానికి ఇజ్రాయెల్ నిరాకరిస్తోంది. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందంతో సంబంధం లేకుండా, ఇజ్రాయెల్ దళాలు దక్షిణ లెబనాన్‌లోని చారిత్రాత్మక ఓడరేవు పట్టణమైన టైర్‌పై జరిపిన ఘోరమైన వైమానిక దాడిలో కనీసం ఎనిమిది మంది మరణించారు. మార్చిలో హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై రాకెట్లను ప్రయోగించినప్పటి నుండి లెబనాన్‌పై జరిగిన అత్యంత భీకరమైన దాడి ఇదే కావడం గమనార్హం. ఇటు ఉత్తర ఇజ్రాయెల్‌లో లెబనాన్ సరిహద్దు సమీపంలోని రామిమ్ రిడ్జ్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఒకరు మరణించారు. వాషింగ్టన్‌తో కుదిరే ఏ శాంతి ఒప్పందమైనా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడుల ముగింపుతో ముడిపడి ఉంటుందని ఇరాన్ స్పష్టం చేస్తోంది. ఈ తాజా సైనిక ఘర్షణల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధి గుండా వాణిజ్యం పునఃప్రారంభం కావడం మరింత ఆలస్యం కానుంది. యుద్ధానికి ముందు ప్రపంచంలోని ముడి చమురు మరియు ద్రవీకృత సహజ వాయువులో ఐదో వంతు ఈ మార్గం గుండానే రవాణా అయ్యేది. ప్రస్తుతం ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధించగా, అమెరికా కూడా ఇరాన్ ఓడరేవులపై ఆంక్షలు విధించింది. అయితే, హార్ముజ్ గుండా నౌకా రవాణా క్రమంగా పెరుగుతోందని, కానీ ఇంధన సరఫరా సాధారణ స్థితికి రావడానికి చాలా నెలలు పడుతుందని అమెరికా ఇంధన శాఖ కార్యదర్శి క్రిస్ రైట్ తెలిపారు. భవిష్యత్తులో ఇరాన్‌తో కుదిరే ఏ శాంతి ఒప్పందమైనా ఆ దేశం అణ్వాయుధాన్ని అభివృద్ధి చేయకుండా అడ్డుకునేలా ఉండాలని ట్రంప్ డిమాండ్ చేస్తుండగా, తమపై అంతర్జాతీయ ఆంక్షలను ఎత్తివేయాలని, స్తంభింపజేసిన బిలియన్ల డాలర్ల ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ పట్టుబడుతోంది.

# ఏఐతో ఉద్యోగాలు సేఫ్ అనే వారు వినండి

**15 వేల మందిని తీసేస్తున్న కాగ్నిజెంట్**

కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తన వ్యాపార గమనాన్ని సమూలంగా మార్చే దిశగా 'ప్రాజెక్ట్ లీప్' అనే ప్రతిష్టాత్మక ప్రణాళికను అమలు చేస్తోంది. కృత్రిమ మేధ పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో, సాంప్రదాయ ఐటీ సేవల నుండి అత్యాధునిక సాంకేతిక ఆధారిత సేవల వైపు మళ్లడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. అయితే, ఈ మార్పు ప్రక్రియలో భాగంగా జశీస్త్రఅఅఓ్ఙఖ్ కంపెనీ తన అంతర్జాతీయ శ్రామిక శక్తిలో గణనీయమైన కోత విధిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 12 వేల నుండి 15 వేల మంది ఉద్యోగులను తొలగించడానికి కాగ్నిజెంట్ సిద్ధమవుతోంది. ఈ నిర్ణయం ఐటీ పరిశ్రమలో, ముఖ్యంగా భారతదేశంలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. కాగ్నిజెంట్ మొత్తం ఉద్యోగుల్లో సుమారు రెండున్నర లక్షల మంది భారతీయులే కావడంతో.. ఈ కోత ప్రభావం అత్యధికంగా మన దేశంపైనే పడనుంది. దాదాపు 13 వేల మంది భారతీయ ఉద్యోగులు తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని అంచనా. ఈ భారీ మార్పు వెనుక ఉన్న ప్రధాన కారణం ఐటీ పరిశ్రమలో నియామక నమూనా మారుతుండటమే. గత దశాబ్ద కాలంగా ఐటీ కంపెనీలు 'పిరమిడ్ మోడల్'ను అనుసరిస్తున్నాయి. ఇందులో భారీ సంఖ్యలో ఫ్రెషర్లు (జూనియర్లు) ఉండి, వారి పైన తక్కువ మంది సీనియర్లు పర్యవేక్షకులుగా ఉండేవారు. కానీ ప్రస్తుత డిజిటల్ యుగంలో క్లయింట్ల అవసరాలు మారాయి. వారు కేవలం పని జరిగితే సరిపోదని, అది అత్యంత సమర్థవంతంగా, వేగంగా జరగాలని కోరుకుంటున్నారు. అందుకే సీఈఓ రవి కుమార్ ఎస్ 'విశాలమైన, సంక్షిప్త పిరమిడ్' విధానాన్ని తెరపైకి తెచ్చారు. అంటే, సాధారణ పనులను ఏఐ, ఆటోమేషన్ ద్వారా పూర్తి చేస్తూ, కేవలం అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులనే కీలక బాధ్యతల్లో ఉంచడం ఈ వ్యూహం ఉద్దేశ్యం. దీనివల్ల మధ్య స్థాయి, జూనియర్ స్థాయి ఉద్యోగుల అవసరం తగ్గుతోంది. ఈ పునర్నిర్మాణ ప్రక్రియ కంపెనీపై భారీ ఆర్థిక భారాన్ని కూడా మోపుతోంది. ఉద్యోగ విరమణ ప్యాకేజీలు, ఇతర పునర్వ్యవస్థీకరణ ఖర్చుల కోసం కాగ్నిజెంట్ సుమారు ఐ230 నుండి ఐ320 మిలియన్ల వరకు కేటాయించింది. ఇందులో అధిక శాతం ఖర్చులు 2026 నాటికే పూర్తవుతాయని కంపెనీ భావిస్తోంది. అదే సమయంలో, ఏఐ రంగంలో తన పట్టును




పెంచుకోవడానికి వ్యూహాత్మక కొనుగోళ్లకు కూడా ప్రాధాన్యత ఇస్తోంది. దీనికి నిదర్శనంగా, ఏఐ-కేంద్రీకృత ఐటీ నిర్వహణ సంస్థ అయిన 'అస్ట్రేయా'ను సుమారు ఐ600 మిలియన్లకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. అంటే ఒకవైపు ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తూనే, మరోవైపు సాంకేతిక మౌలిక సదుపాయాల కోసం భారీగా పెట్టుబడులు పెడుతోంది. కాగ్నిజెంట్ తీసుకుంటున్న ఈ చర్యలు కేవలం ఆ కంపెనీకి మాత్రమే పరిమితం కాలేదు. టీసీఎస్, యాక్సెంచర్, హెచ్‌సీఎల్‌టెక్, ఒరాకిల్ వంటి గ్లోబల్ ఐటీ దిగ్గజాలు కూడా దాదాపు ఇదే విధమైన మార్పులను అనుసరిస్తున్నాయి. మానవ శ్రమ, సాంకేతికతను మిళితం చేసే బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా కంపెనీలు తమ ఉత్పాదకతను పెంచుకోవాలని చూస్తున్నాయి. సీఎఫ్ఓ జతిన్ దలాల్ అంచనాల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ లీప్ ద్వారా 2026-27 నాటికి కంపెనీ వందల మిలియన్ డాలర్ల ఖర్చులను ఆదా చేయగలుగుతుంది. ఈ ఆదా అయిన మొత్తంలో కొంత భాగాన్ని తిరిగి ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి, భవిష్యత్ సాంకేతిక కొనుగోళ్లకు మళ్లించనున్నారు. క్లుప్తంగా చూస్తే, కాగ్నిజెంట్ చేపట్టిన ఈ పరివర్తన ఐటీ రంగంలో కొత్త శకానికి ఆరంభంగా కనిపిస్తోంది. ఇది తక్షణమే వేలాది మంది ఉద్యోగుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినప్పటికీ, దీర్ఘకాలంలో కంపెనీ యొక్క పోటీతత్వాన్ని, లాభదాయకతను పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉద్యోగులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాల్సిన ఆవశ్యకతను ఈ పరిణామాలు మరోసారి గుర్తు చేస్తున్నాయి. ఏఐ యుగంలో మనుగడ సాగించాలంటే కేవలం శ్రమ సరిపోదని, సాంకేతిక పరిజ్ఞానమే శ్రీరామరక్ష అని స్పష్టమవుతోంది.

## ఒరాకిల్ లేఆఫ్స్, 20 వేల మంది సీనియర్ ఉద్యోగులు ఔట్




దారుణంగా ఫ్రెషర్ల పరిస్థితి.. టెక్ రంగంలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. తాజాగా సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఒరాకిల్ ప్రకటించిన తాజా లేఆఫ్స్ టెక్ రంగాన్ని నివ్వెరపరిచాయి. ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 వేల నుంచి 30 వేల మంది ఉద్యోగులను తొలగించాలని సంస్థ నిర్ణయించడం, టెక్ ప్రపంచంలో నెలకొన్న అనిశ్చితికి అద్దం పడుతోంది. అమెరికా, ఇండియా, కెనడా, లాటిన్ అమెరికా దేశాల్లో ఉన్న ఒరాకిల్ కార్యాలయాలపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండనుంది. సోమవారం ఉదయం ఉద్యోగులకు అందిన ఈ-మెయిల్స్ వారి భవిష్యత్తును ఒక్కసారిగా ప్రశ్నార్థకం చేశాయి. ఈ లేఆఫ్స్‌లో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే.. కంపెనీ కేవలం ఖర్చు తగ్గించుకోవడమే కాకుండా, అత్యంత అనుభవం ఉన్న సీనియర్ ఉద్యోగులను సైతం లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. దీనికి నిదర్శనంగా, ఒరాకిల్‌లో 33 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న నీనా లివిస్ వంటి సీనియర్ సెక్యూరిటీ ప్రొఫెషనల్ కూడా తన ఉద్యోగాన్ని కోల్పోయారు. 1990లో సంస్థలో చేరి, డేటాబేస్, ఎథికల్ హ్యాకింగ్, సెక్యూరిటీ ప్లాట్‌ఫామ్‌ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నిపుణులను కూడా వదులుకోవడం, కంపెనీ ప్రాధాన్యతలు ఏ విధంగా మారుతున్నాయో తెలియజేస్తోంది. కృత్రిమ మేధ ప్రభావం వల్ల సీనియర్ల స్థానాలు ప్రమాదంలో పడ్డాయని నీనా లివిస్ వ్యక్తం చేసిన అభిప్రాయం ఇప్పుడు సాఫ్ట్‌వేర్ నిపుణుల్లో చర్చనీయాంశమైంది. ాత్ఝుఎశ్రీవ మాత్రమే కాకుండా మెటా, మైక్రోసాఫ్ట్, డిస్నీ వంటి ఇతర దిగ్గజ సంస్థలు కూడా గత కొంతకాలంగా భారీగా ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. ఈ కంపెనీలన్నీ ఇప్పుడు "ఏఐ ఫస్ట్" అనే వ్యూహంతో ముందుకు వెళ్తున్నాయి. అంటే, పనులను ఆటోమేట్ చేయడం ద్వారా మానవ వనరుల అవసరాన్ని తగ్గించుకోవడమే వీటి ప్రధాన లక్ష్యం. తక్కువ పెట్టుబడితో, తక్కువ మంది ఉద్యోగులతో అధిక లాభాలను ఆర్జించాలనే కార్పొరేట్ ధోరణి పెరిగింది. ఈ క్రమంలోనే భారీ వేతనాలు తీసుకునే సీనియర్ల కంటే, ఏఐ సాంకేతికతను వాడుకుంటూ తక్కువ జీతానికి పనిచేసే యువ ఉద్యోగుల వైపు కంపెనీలు మొగ్గు చూపుతున్నాయి. ఈ మార్పుల వల్ల కొత్తగా పట్టభద్రులైన ఫ్రెషర్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఒకప్పుడు ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు విరివిగా లభించేవి, కానీ ఇప్పుడు ఆ పనులన్నీ ఆటోమేషన్ పరిధిలోకి వెళ్లిపోయాయి. టాప్ కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ తగ్గించడమే కాకుండా, అత్యవసరమైతే తప్ప కొత్తవారిని తీసుకోవడం లేదు. దీంతో నిన్నటి వరకు సురక్షితమని భావించిన మేనేజర్, డైరెక్టర్ స్థాయి ఉద్యోగాలు కూడా ఇప్పుడు గ్యారెంటీ లేకుండా పోయాయి. విద్యా సంస్థలు సైతం ఇప్పుడు 100 శాతం ఉద్యోగ హామీ ఇవ్వలేకపోతున్నాయి. ఒరాకిల్ తన వ్యాపారాన్ని క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైపు మళ్లించుకుంటోంది. ఈ ప్రక్రియలో భాగంగా తన వర్క్‌ఫోర్స్‌ను పూర్తిగా పునర్నిర్మించుకుంటోంది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, పాత తరం నైపుణ్యాల కంటే ఆధునిక ఏఐ నైపుణ్యాలకు విలువ పెరుగుతోంది. అయితే, దశాబ్దాల కాలం కంపెనీ ఎదుగుదల కోసం శ్రమించిన నిపుణులను ఇలా హఠాత్తుగా తొలగించడం శోచనీయం. లాభాలే పరమావధిగా సాగుతున్న ఈ ప్రయాణంలో ఉద్యోగ భద్రత అనేది నేడు ఒక మిథ్యగా మారుతోంది. టెక్ నిపుణులు తమను తాము నిరంతరం అప్‌డేట్ చేసుకుంటే తప్ప, ఈ పోటీ ప్రపంచంలో మనుగడ సాగించడం కష్టతరంగా మారుతోంది.ఐ

## టీసీఎస్ కీలక నిర్ణయం ఐటీ ఉద్యోగాల్లో ఏఐ ఏజెంట్ల హవా, ఫ్రెషర్ల నియామకాలపై భారీ ప్రభావం!







ఐటీ రంగంలో పెను మార్పులు రాబోతున్నాయని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు వివిధ విభాగాల్లో మనుషులతో సమానంగా పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల దేశంలోనే అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ అయిన టీసీఎస్ నియామక ప్రక్రియలో శాశ్వత మార్పులు రానున్నాయి. ఇకపై కేవలం ఉద్యోగుల సంఖ్య కంటే, ఆటోమేషన్ టూల్స్ ద్వారా పని సామర్థ్యాన్ని పెంచుకోవడంపైనే కంపెనీ ప్రధానంగా దృష్టి పెట్టనుంది.ప్రస్తుతం టెక్ పరిశ్రమలో పాత రిక్రూట్‌మెంట్ పద్ధతులు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజ కంపెనీలు కూడా ప్రాజెక్టుల వేగం పెరిగినప్పటికీ, క్యాంపస్ నియామకాలను తగ్గించాయి. ఏఐ టూల్స్ వల్ల ఉత్పాదకత పెరగడంతో, తక్కువ మంది సిబ్బందితోనే ఎక్కువ పనిని పూర్తి చేసే అవకాశం కలిగింది. ఈ పరిణామం భారతీయ ఐటీ రంగంలో ఎంట్రీ లెవల్ ఉద్యోగాల కోతకు దారితీసేలా కనిపిస్తోంది. ఏజెంట్ల ప్రభావం: ఫ్రెషర్ల నియామకాలు, ఐటీ ఉద్యోగాల భవితవ్యంఐటీ రంగంలో ఇప్పుడు జనరల్ సాఫ్ట్‌వేర్ రోల్స్ కంటే స్పెషలైజ్డ్ టాలెంట్‌కే డిమాండ్ పెరుగుతోంది. భవిష్యత్తులో మెషిన్ లెర్నింగ్ ఆపరేషన్స్ , డేటా ఇంజనీరింగ్ వంటి విభాగాల్లో నైపుణ్యం ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుంది. అనుభవం ఉన్నవారిని తీసుకునేటప్పుడు కూడా 'ఏజెంటిక్ వర్క్‌ఫ్లోస్' నిర్వహించగల వారికే కంపెనీలు మొగ్గు చూపుతున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ప్రాజెక్టుల డెలివరీ, క్లయింట్ సంతృప్తి కోసం ఈ ఏఐ ప్రక్రియలు ఇప్పుడు కీలకంగా మారాయి. అందుకే, కొత్తగా వచ్చే టెక్నాలజీలపై పట్టు ఉన్న అభ్యర్థులకే రిక్రూటర్లు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు.నైపుణ్యం నియామకాల ట్రెండ్‌మరియు భారీ డిమాండ్‌డేటా ఇంజనీరింగ్‌అత్యంత ప్రాధాన్యతబేసిక్ డెవలప్‌మెంట్ తగ్గిన నియామకాలుస్కిల్స్ మార్పు.. కార్పొరేట్ రంగంలో ఏఐ ఏజెంట్ల హవా2027 ఆర్థిక సంవత్సరం నాటికి జీతాల నిర్మాణంలో, ముఖ్యంగా వేరియబుల్ పేలో భారీ మార్పులు ఉండవచ్చు. ఉద్యోగి ఉత్పాదకత, ఏఐ టూల్స్‌ను ఎంతవరకు వాడుతున్నారనే అంశాల ఆధారంగానే ఈ చెల్లింపులు ఉండే అవకాశం ఉంది. ఆటోమేషన్ వేగంగా పెరుగుతున్న తరుణంలో ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకోవడం ) తప్పనిసరని నిపుణులు సూచిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో ఏఐని భాగం చేసే సిబ్బందికి కంపెనీలు మంచి ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. లాభాలను పెంచుకుంటూనే, అంతర్జాతీయ క్లయింట్‌లకు వేగంగా సేవలు అందించడమే లక్ష్యంగా కంపెనీలు ఈ వ్యూహాన్ని అనుసరిస్తున్నాయి.బేసిక్ కోడింగ్ పనుల కోసం భారీగా ఉద్యోగులను తీసుకునే రోజులు త్వరలోనే ముగియనున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే భారతీయ ఐటీ నిపుణులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉండాలి. ఏఐ ఏజెంట్ల వైపు మళ్లుతున్న ఈ మార్పును అందిపుచ్చుకోవాలంటే నైపుణ్యాల అభివృద్ధిలో చురుగ్గా ఉండటం ఒక్కటే మార్గం. ఆటోమేషన్‌ను అధిగమించి కెరీర్‌లో ఎదగాలంటే ఈ మార్పులకు అనుగుణంగా మారడం అత్యవసరం. ఇదే భారతీయ సాఫ్ట్‌వేర్ రంగ భవిష్యత్తును నిర్ణయించనుంది.




## నాని 'ది పారడైజ్' మళ్లీ వాయిదా? రవితేజ 'ఇరుముడి' కోసమేనా!

నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ది పారడైజ్' మరోసారి వాయిదా పడే దిశగా కనిపిస్తోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రం, ఆ తర్వాత ఆగస్టు 21కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆ ఆగస్టు 21వ తేదీని మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న 'ఇరుముడి' సినిమా లాక్ చేసుకోవడంతో నాని సినిమా పోస్ట్‌పోన్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. సినిమాకు సంబంధించిన కొంత వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉండటమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోషల్ మీడియాలో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం.. 'ది పారడైజ్' చిత్రం సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ప్రచారం మాత్రమేనని, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉందని ఇండస్ట్రీ టాక్. బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది పారడైజ్' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

## 'పెద్ది'కి మళ్లీ రిపేర్లు.. సెకండాఫ్‌లో కీలక మార్పులు, కొత్త వెర్షన్ సిద్ధం!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమా కంటెంట్ విషయంలో వచ్చిన విమర్శలను మేకర్స్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చిన నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని మరింత మెరుగుపరచే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. హీరోయిన్‌ను చూపించిన తీరు, కొన్ని షాట్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దర్శకుడు బుచ్చిబాబు క్షమాపణలు చెబుతూ ఆ సన్నివేశాలను తొలగించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం థియేటర్లలో ఆ మార్పులతో కూడిన వెర్షన్ ప్రదర్శితమవుతోంది. అయితే తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది'లో మార్పులు అక్కడితో ఆగలేదని తెలుస్తోంది. ముఖ్యంగా సెకండాఫ్ నిడివి, కథనం వేగంపై ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఎడిటింగ్ మార్పులు చేయాలని చిత్రబృందం నిర్ణయించినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో సెకండాఫ్‌లో వచ్చే కొన్ని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌ను తగ్గించి, వాటి స్థానంలో రామ్ చరణ్ మరియు జగపతి బాబు పాత్రల మధ్య భావోద్వేగపూరిత సన్నివేశాలను జోడించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. ఈ మార్పులతో కథ మరింత బలంగా, భావోద్వేగంగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నారట. అలాగే సినిమాలోని కొన్ని నెమ్మదిగా సాగిన భాగాలను కత్తిరించి, కథనాన్ని మరింత రేసీగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల దృష్టిని నిలబెట్టేలా సెకండాఫ్‌ను మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎడిటింగ్ పనులు పూర్తయిన తర్వాత చిత్రానికి మళ్లీ సెన్సార్ అనుమతి తీసుకుని, కొత్త వెర్షన్‌ను థియేటర్లలో ప్రదర్శించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వీలైనంత త్వరగా, ముఖ్యంగా వచ్చే వీకెండ్‌కు ముందే ఈ అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, మిశ్రమ టాక్ వచ్చినప్పటికీ 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పుడు ఈ కొత్త మార్పులు సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తాయా? కలెక్షన్లపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. విడుదల తేదీ ఖరారు!






బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947' గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

## వీడి అనుమానంలో మనం విడిపోయేలా ఉన్నాం'



యంగ్ హీరో రాగ్ మయూర్ నటించిన లేటేస్ట్ సైకాలాజికల్ కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ సినిమాకు విమల్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్తియాని, హిరాచంద్ దండ్ నిర్మించారు. ఈ చిత్రంలో మెరిన్ ఫిలిప్ హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా రిలీజైన టీజర్ చూస్తుంటే ప్రతి విషయానికి అనుమానపడే వ్యక్తిగా హీరో రాగ్ మయూర్ కనిపించారు. ప్రతిదాన్ని అనుమానించే హీరో పెళ్లి విషయంలో ఏం చేశారనే నేపథ్యంలోనే ఈ మూవీని తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో ప్రిన్స్, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, రాశి, ?అజయ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూలై 10న థియేటర్లలో సందడి చేయనుంది.





## నాగ చైతన్య సూపర్ హిట్ థ్రిల్లర్ సిరీస్‌పై క్రేజీ బజ్ ..

### ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ జత కట్టిన క్రేజీ కాంబో

అక్కినేని యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు భారీ థ్రిల్లర్ మూవీ 'వృష కర్మ'లో నటిస్తూనే, మరోవైపు తన కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఓటీటీ సిరీస్ 'దూత' రెండో సీజన్ కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రారంభమైన 'దూత 2'పై రోజురోజుకు ఆసక్తికరమైన వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దర్శకుడు విక్రమ్ కె కుమార్ తెరకెక్కించిన 'దూత' తొలి సీజన్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణను సొంతం చేసుకుంది. హారర్, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ సిరీస్ ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, నాగ చైతన్యకు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు రెండో సీజన్ మరింత భారీ స్థాయిలో తెరకెక్కనున్నట్లు సమాచారం. తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న వార్తల ప్రకారం, ప్రముఖ నటి భూమిక చావ్లా 'దూత 2'లో కీలక పాత్ర పోషించనున్నారట. ఈ విషయంపై అధికారిక ప్రకటన రానప్పటికీ, భూమిక పాత్ర కథలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, నాగ చైతన్య-భూమిక కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది. ఇప్పటికే 2018లో వచ్చిన 'సవ్యసాచి' చిత్రంలో నాగ చైతన్యతో కలిసి నటించిన భూమిక, ఇప్పుడు 'దూత 2'లో మరో ఆసక్తికరమైన పాత్రలో కనిపించబోతున్నారని టాక్. ఆమె పాత్ర కథనంలో కీలక మలుపులకు కారణమవుతుందని కూడా సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి సీజన్‌లో ప్రింట్ మీడియా, వార్తాపత్రికల నేపథ్యంలో సాగే భయానక మిస్టరీని దర్శకుడు విక్రమ్ కె కుమార్ అద్భుతంగా చూపించారు. జరగబోయే ఘటనలను ముందుగానే చెప్పే వార్తాపత్రికల కాన్సెప్ట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో సీజన్‌లో పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి దర్శకుడు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీ, డిజిటల్ ప్రపంచం లేదా మరొక వినూత్నమైన అంశాన్ని కథలో భాగం చేయనున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే మేకర్స్ మాత్రం కథకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. ఇక ఈ సిరీస్ మరో ప్రత్యేకత ఏమిటంటే, నాగ చైతన్య కేవలం హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన కెరీర్‌లో నిర్మాతగా ప్రారంభించిన తొలి ప్రాజెక్ట్ 'దూత 2' కావడం విశేషం. దీంతో ఈ సిరీస్‌పై చైతన్య ప్రత్యేక శ్రద్ధ పెట్టుతున్నట్లు సమాచారం.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com